నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం
26 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే ధ్యేయం

**సంక్షేమం, అభివృద్ధి నా లక్ష్యం - నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి**

**అర్హులైన వారికి స్థలాలు, ఇళ్ళు - మార్టూరు ఎన్నికల శంఖారావంలో ఏలూరి**



మార్టూరు, మేజర్‌న్యూస్: పేదరికంలేని సమాజం కోసం, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ధ్యేయమని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం మార్టూరు లోని నేతాజీనగర్ రాంనగర్ ఎన్నికల శంఖారావంలో భాగంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేం దుకు కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తానన్నారు. అభివృద్దే సంక్షేమమే లక్ష్యంగా విశేష కృషి చేశానని మళ్లీ అభివృద్ధిని పున: ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని పునరుద్ఘాటించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి స్థలాలు, ఇళ్ళు ఇచ్చేందుకు తొలి ప్రాధాన్యత నిస్తానన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజక వర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు సెంట్ల స్థలం ఇచ్చేందుకు అధినేత చంద్రబాబు అంగీకరించారని పేర్కొన్నారు. రాష్ట్రానికి పట్టిన శని కొద్దిరోజుల్లోనే వదిలిపోతుందన్నారు. రాష్ట్రానికి మిగతా 3లో



# పొందూరులో వైసిపికి బీటలు

**సరైన నాయకుడు లేడు, చోటా నేతల వైఖరితో డ్యామేజ్**

**దళితవాడలను సమన్వయం చేసుకోలేని దళిత అభ్యర్థి**

**టిడిపికి కంచుకోటగా మారుతున్న పొందూరు**

**స్వామిని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటాం: ఎస్సీ కాలనీవాసులు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : టంగుటూరు మండలం పొందూ రు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలయ్యింది. గ్రామ వైసిపిలో సరైన నాయకుడు లేకపోవడంతో ఆ పార్టీ చతికల పడింది. గతంలో వైసిపికి కంచు కోటగా ఉన్న పొందూరు గ్రామం వైసిపి నేతల కుమ్ము లాటతో నేడు తెలుగు దేశం పార్టీకి కంచుకోటగా మారింది. వైసిపిలో సరైన నాయ కత్వం లోపించడంతో గ్రామంలో ఎస్సీ కాలనీ యువత టిడిపిలోకి జంప్ అవుతు న్నారు. వైసిపిలో గ్రామ నేతలుగా ఫీలైయ్యే చోట నేతలు మాత్రం చోద్యం చూస్తున్నా రన్నారు. వైసిపి అసెంబ్లీ అభ్యర్ధి ఆదిమూలపు సురేష్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయి ఉండీ కూడా మాదిగల పల్లెలను సమన్వయం చేసుకో వడంతో విఫలం చెందారు. పొం దూరు నేతల తీరు వల్ల పల్లెల్లోని యువత మిగతా 3లో

# పారదర్శకత, నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలి: హసీబ్ ఉర్ రెహమాన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పారదర్శకత, నిష్పక్ష పాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలని పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్ సూచించారు. ప్రకాశం జిల్లాలోని నియోజకవర్గాల నోడల్ పోలీస్ అధికారులు, పోలీస్ అధికారులతో పోలీస్ అబ్జర్వర్ గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నైసర్గిక మరియు భౌగోళిక విస్తీర్ణం, సరిహద్దులు అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ స్టేషన్ లు, ఎన్నికల దృష్ట్యా పోలీసులు తీసుకుంటున్న చర్యలు, విధులు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్పీ వివరించారు. ఎస్పీ సునీల్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా తీసుకున్న బందోబస్తు చర్యలు, చెక్ పోస్టుల ఏర్పాటు-పనితీరును, సెక్యూరిటీ తదితర ఏర్పాట్లను వివరించారు. ఎన్నికల కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు ఎన్నికలకు సంబంధించి పోలీస్ శాఖ పరంగా తీసుకున్న చర్యలను అబ్జర్వర్‌కి వివరించారు. జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఏర్పాటు చేసిన రూట్స్ వివరాలు తెలియజేశారు. సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు ఎన్నికలు పూర్తి అయ్యేవరకు కొనసాగుతా యని అన్నారు. పోలీస్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్‌ల మిగతా 3లో







# ముస్లింలను రెచ్చగొడుతున్న వైసిపి

**19వ వార్డు ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి, మేజర్‌న్యూస్: వైసీపీ రిజర్వేషన్ ఎత్తేస్తా రంటూ అసత్యపు ప్రచారాలతో ముస్లింలను వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తూ రెచ్చగొడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని 19వ వార్డులో గురువారం సాయంత్రం ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఇంటింటికి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోకి వెళ్లిన ఎమ్మెల్యేకు స్థానికుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పారిశుధ్యం పనులు సక్రమంగా జరగడం లేదని, తాగునీటి సమస్య కూడా అధికంగా ఉందని స్థానికులు వాపోయారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా పట్టణ ప్రజలు తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జగన్ రెడ్డి రాజకీయాలకు అర్థాలే మార్చేసాడని నమ్మి ఓట్లు వేసిన దళితులు మైనార్టీలను నట్టేట ముంచిన ఘనుడు జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. అంగన్వాడి మున్సిపల్ కార్మికులు చివరికి తను నియమించిన వాలంటీర్లు మిగతా 3లో

# జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి.. రాష్ట్రాన్ని కాపాడండి**

**చంద్రన్న పాలనలో రాష్ట్రం సుభిక్షం, పేదల సంక్షేమం**

**వెంగముక్కలపాలెంలో ఎన్నికల ప్రచారంలో దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ నగర పరిధిలోని 18వ డివిజన్ వెంగముక్కలపాలెంలో ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌లతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్ లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే మిగతా 3లో





## నరేంద్ర వర్మ తోనే బాపట్ల ప్రగతి సాధ్యం: ఇస్లాం పేట యువత



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల 30 వార్డు ఇస్లాం పేటకు చెందిన పదకొండు మంది వైసీపి నుండి టీడీపిలోకి చేరారు.బాపట్ల నియోజకవర్గ టీడీపి మిత్రపక్ష కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ తోనే బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని భావించి టీడీపి లో చేరామన్నారు మహ్మద్ సిరాజుద్దీన్, పఠాన్ జిలానీ ఖాన్, సయ్యద్ సుభానీ, షేక్ షరీఫ్, షేక్ ఖాజా, పఠాన్ రెహమాన్ ఖాన్, పఠాన్ మహబూబ్ ఖాన్, షేక్ మహబూబ్, షేక్ రసూల్, షేక్ మహబూబ్, పఠాన్ అన్వర్ ఖాన్ (బుజ్జి) తదితరులు.బాపట్ల పట్టణ టీడీపి కార్యాలయంలో వేగేశన నరేంద్ర వర్మ అందరికీ పార్టీ కండువాను వేసి పార్టీలోకి స్వాగతించారు.

### నరేంద్ర వర్మ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తాం: వెంగళ విహార్ యువత



బాపట్ల పట్టణ 12వార్డు వెంగళ విహార్ ప్రజలు మాజీ కౌన్సిలర్ చింతా కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పి.బోయేసు,జోగి.ఎలమంద,చింతా ప్రేమ్ కుమార్,కాగిత వినోద్,బడుగు రాజేష్, ఎమ్.సుధాకర్,ఎమ్. జూలియట్, ఎన్ కోటేశ్వరరావు,పలశాల,నక్కా.ఎల్లయ్య, నక్కా కుటుంబరావు,దూపాటి.వెంకట్ (ఎమ్ ఆర్ పీ ఎస్) టీడీపిలో చేరారు. బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపి మిత్రపక్ష కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ గెలుపు కోసం నూటికి నూరుశాతం శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు.

## బీసీ నాయకుడు చేజర్ల సతీష్ టీడీపీలో చేరిక



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ 18వ వార్డు మాజీ కౌన్సిలర్ చేజర్ల కోటేశ్వరమ్మ కుమారుడు చేజర్ల సతీష్ టీడీపీలో చేరారు. వారితో పాటు చేజర్ల వెంకయ్య, మున్నం నాగేశ్వరరెడ్డి టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీలో చేరామన్నారు. బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేగేశన నరేంద్ర వర్మ పార్టీ కండువాను వేసి టీడీపిలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు కళ్లం హరనాథ రెడ్డి, శలగల రాజశేఖర్ బాబు, తాతా జయ ప్రకాశ్ నారాయణ, గొల్లపల్లి శ్రీనివాసరావు, చేజర్ల శ్రీనివాసరావు, ముళ్లంపాటి శేషు పాల్గొన్నారు.

## కోన ఇంటి స్థలం బంజర భూమి: పర్రె కోటయ్య



బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ దాఖలు అఫిడియట్ పత్రాలలో కోన రఘుపతి ఇంటి స్థలంపై పొందుపరిచిన వివరాలు తప్పుడు వివరాలని దీనిపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు కోటయ్య. జడ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పడిన జై భీమ్ రావ్ భారత్ పార్టీ, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి పర్రె కోటయ్య మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గ వైయస్సార్సీపి అసెంబ్లీ అభ్యర్థి కోన రఘుపతి ఇల్లు శిస్తూ కట్టిన బంజరు భూమిలో ఉన్నదని కలెక్టర్ కార్యాలయం వారే 8-09-2020 న సర్టిఫై చేసినారు అని, అది తెలియని బాపట్ల రెవిన్యూ వారు రికార్డులు తారుమారు చేసినరాని, ఈస్ట్ బాపట్ల సర్వేనెంబర్ 712/7 కట్టిన బంజరు భూమి అని ఉమ్మడి గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వారు ధ్రువీకరించిన పత్రాలు,ఈ వివరాలు అన్ని ఆధారా లతో ఈసీ కి ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు.

# 29న ఓటర్ల తుది జాబితా విడుదల: జిల్లా ఎన్నికల అధికారి



బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున ఏప్రిల్ 29న ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమావేశం అయ్యారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఈనెల 29వ తేదీన చిహ్నాలను కేటాయిస్తామని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. 26వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన జరగనుందన్నారు. బుధవారం నాటికి పార్లమెంటు, అసెంబ్లీ నియోజవర్గాలకు కలిపి మొత్తంగా 99 మంది అభ్యర్థులు 147 నామినేషన్లు దాఖలు చేశారన్నారు. పరిశీలన ముగిసిన తదుపరి నామినే షన్ల ఉపసంహరణ, వెనువెంటనే చిహ్నా ల కేటాయింపు ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపిన వెంటనే తుది ఓటర్ల జాబితాను ముద్రి స్తామన్నారు. తుది ఓటర్ల జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు, ప్రతి పోలింగ్ కేంద్రానికి అందజే స్తామన్నారు. ఇప్ప టికే అధిక స్థాయిలో ఓటరు గుర్తింపు కార్డులను తపాలా ద్వారా నేరుగా ఓటర్లకు పంపిణీ చేశామన్నారు. ఈ సమా వేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్ని కల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, బిజెపి నాయకులు కెవి రామకృష్ణ, బిఎస్‌పి నాయకులు కోటే శ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, సిపిఎం నాయకులు కోటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ నాయకులు ఏ బాలాజీ రెడ్డి, వైసీపీ నాయకులు ఐ మా ల్యాద్రి, టిడిపి నాయకులు షేక్ మహ మ్మద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా పోలీసు పరిశీలకులు కెప్టెన్ ఏమ్.ఏ అయ్యప్ప





బాపట్ల, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమీషన్ నిబంధనలకు అనుగుణంగా బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గానికి పోలీసు పరిశీలకులుగా నియమితులైన కెప్టెన్ ఏమ్.ఏ అయ్యప్ప ఏప్రిల్ 25 న గురువారం బాపట్ల జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయానికి వచ్చిన వీరికి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. సార్వత్రిక ఎన్నికలలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించుటకు జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న ముందస్తు చర్యలు, పోలింగ్ స్టేషన్ ల వద్ద కల్పిస్తున్న భద్రతాపరమైన ఏర్పాట్లపై, అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను కట్టడి చేయడానికి తీసుకుంటున్న చర్యల గురించి, బాపట్ల జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తీరుపై చర్చించారు. పరిశీలకులను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో అడిషనల్ ఎస్పి టి.పి.విఠలేశ్వర్ తదితరులు ఉన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల ప్రాంగణంలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయం నందు ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని మలేరియా జ్వరము దోమల ద్వారా వ్యాధిని అరికట్టుట, దోమ కాటు నుండి ప్రజలు రక్షణ పొందుట వంటివి ప్రజల అవగాహన కొరకు జిల్లా ఇమ్యూనిటీ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి వై రాజ్ కుమార్ నిర్వహిస్తున్న ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ. దోమతెరలు వాడాలి, గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి, నీటిని నిల్వ ఉంచే తొట్లు, డ్రమ్స్ మొదలగు వాటిపై మూతలు ఉంచడం ద్వారా దోమలు పెరగకుండా జాగ్రత్త పడటం, గృహాలకు దోమతెర లాంటి మెస్సులు వాడటం వలన దోమ కాటు నుండి రక్షణ పొందటం, స్వచ్ఛభారత్ దోమల నివారణకు మంచి అవకాశం అని ప్రజలు దోమల వృత్తి నివారణ చర్యలు పాటించి మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోధ వ్యాధి మెదడు వ్యాధులు రాకుండా రక్షణ పొందాలని కోరారు జిల్లా మలేరియా అధికారి వై రాజ్ కుమార్. పట్టణంలో సాగిన ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏ ఎన్ ఎం ఎస్, ఆశా వర్కర్స్, ఆరోగ్య పరివేక్షకులు, జిల్లా మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షేక్ షకీల్, సూపర్వైజర్ జే.రాంబాబు, శరత్ బాబు,ఎస్ వై ఓ షేక్ ఖాదర్, జిల్లా ఎడిమిక్ హెచ్ ఇ ఓ రవిరాజు, శ్రీనివాసరావు, మాస్ మీడియా డిప్యూటీ డెమో బి మరియమ్మ, హెచ్ ఈ ఆర్ అరుణ, నాగార్జున రెడ్డి, ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు, సి హెచ్ ఓ నాగేశ్వరరావు, పి ఎస్ కే కాలేజ్ ఆఫ్ నర్సింగ్ (బి ఎస్సి) సుశీల స్కూల్ ఆఫ్ నర్సింగ్ (జి ఎన్ ఎం) ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంగ్లీషు విద్య బోధన అందించడం అభినందనీయం



కొల్లూరు,మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతం మైనా కొల్లూరులో ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుచేసి ఇంగ్లీషు విద్య బోధన అందించడం అభినందనీయమని రిటైర్డ్ ఎంఈఓ కొల్లి రమేష్ బాబు అన్నారు. గురువారం సాయంత్రం కొల్లులోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణంలో స్కూల్ యానివర్సరీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు స్కూల్ ప్రిన్సిపాల్ అనిత కుమారి రాజన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ఎంఈఓ సురేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ చక్కని వాతావరణం లో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు క్రమశిక్షణతో విద్యార్థులకు అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రిటైర్డ్ ఎంఈఓ కొల్లి సురేష్ బాబు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు స్వరూప రాణి, స్కూల్ ప్రిన్సిపాల్ అనిత కుమారి రాజన్ లు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పెద్ద రంగస్వామి నామినేషన్ దాఖలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల పెద్ద రంగస్వామి మరియు సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో భారీ ర్యాలీతో మొద టిసారిగా శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నుండి బయలుదేరి వైయస్సార్ విగ్రహం మీదుగా అయ్యప్ప స్వామి గుడి వరకు భారీ ర్యాలీగా వచ్చారు. అక్కడ నుండి రూల్స్ ప్రకారం ఐదు మందితో గిద్దలూరు తహసిల్దార్ ఆఫీస్ నందు రిటర్నింగ్ ఆఫీసర్ ఆఫీస్ నందు నామినేషన్ పత్రాలు ఆర్ఓకి అందచేశారు.

## గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న తాండ్ర



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం రైలు పేటకు చెందిన మాజీ సైనికుడు నల్లగొర్ల కోటేశ్వరరావు నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో బాపట్ల మాజీ సైనికుల తో కలిసి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, మాజీ సైనికులు క్రమ శిక్షణ కలిగిన జీవనం సాగిస్తూ నూతన గృహాలను సైతం నిర్మించుకుంటూ సమాజంలో అభివృద్ధి చెందటం సంతోష దాయకం అని కొనియాడారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు కే ఆంజనేయులు, కొల్లా ప్రకాశం, షేక్ బాజీ, పసుపులేటి ప్రసాద్, డి వెంకటేశ్వర్లు, వెంకట కృష్ణా రెడ్డి, అడ్వకేట్ విఠల్ రెడ్డి మరియు రుక్మదర రావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## మలేరియా నివారణకు పరిశుభ్రతే మార్గం



నగరం, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రతే మలేరియా నివారణకు మార్గమని మండల పరిధిలోని ధూళిపూడి పిహెచ్‌సీ వైద్యులు జాన్‌ప్రసాద్, నజీలపర్వీన్‌లు అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ధూళిపూడిలో ర్యాలీ ప్రారంభించి మలేరియా జ్వరం రాకుండా తీసికోవాల్సిన జాగ్రత్తలు వారు వివరించారు. అనంతరం దోమకాటు-పెనుముప్పు, దోమ పుట్టరాదు-దోమ కుట్టరాదు, వేపాకు పొగ-దోమలకు సెగ, దోమ తెరకట్టు-దోమ పనిపట్టు అనే నినాదాలు చేశారు. కార్యక్రమంలో ధూళిపూడి పిహెచ్‌సి సిహెచ్‌ఓ ఎస్. బాబురావు, సూపర్వైజర్లు టి. త్యాగరాజు, కె. స్వర్ణలత, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎం లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేను లోకల్, ఆశీర్వదించండి

## అట్టహాసంగా ఇండియా కూటమి ఒంగోలు ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి నామినేషన్





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి నామినేషన్ అట్ట హాసంగా జరిగింది. లాయర్ పేట సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈద భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈదా వెంట సిపిఐ, సిపిఎం శ్రేణులుమద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా మీడియా పాయింట్ వద్ద ఈదా మాట్లాడుతూ సిపిఐ, సిపిఎం బలపరిచిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను ఒంగోలు పార్లమెంటుకు ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నామన్నారు. తాను ఒంగోలు ప్రభుత్వ హాస్పిటల్ లోనే జన్మించానని, తన చదువు అంతా ఒంగోలులోనే గడిచిందని, తాను ఇండియా ఆర్మీలో పని చేశానని, ఒంగోలులో లాయర్ కాక కూడా ప్రాక్టీస్ చేశానని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తున్న తనకు ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలు తో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్థానికుడు కాదన్నారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో ఏఏ నియోజక వర్గం ఎక్కడెక్కడ ఉందో, ఏ గ్రామం ఎక్కడెక్కడ ఉన్నాయో కూడా తెలియదు అన్నారు. జిల్లా సమస్యల పట్ల అవగాహన లేదన్నారు. అవినీతి పరుడిగా, భూ కబ్జాల నేతగా ఎంతో పేరు గడించారన్నారు. చివరకు ఆయన పని చేసే నియోజకవర్గంలో స్మశానాలను కూడా వదల లేదన్నారు. ఎర్రచందనం స్మగ్లర్‌గా ఈపాటికి అతనిపై ఎన్నో కేసులు ఉన్నాయన్నారు. జిల్లాకు ఒక ఫ్యాక్టరీ గాని, ఒక పరిశ్రమ గాని తెచ్చిన దాఖలాలు లేవన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన దాఖలాలు లేవన్నారు. ఇటువంటి వారు మన జిల్లాకు అవసరమా అని ప్రశ్నించారు. కేవలం రెడ్డి ఆధిపత్యం పోతుందనే భయంతోనే మార్కాపురం జిల్లా కాకుండా అడ్డుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదికి మహిళలకు లక్ష రూపాయలు వరకు వారి ఎకౌంట్లో జమ చేయడం జరుగు తుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వస్తుం దన్నారు. యువతకు ఉద్యోగాలు దొరుకుతాయి అన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తారన్నారు. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

## ప్రాంగణ ఎంపికల్లో 559 మంది శ్రీ హర్షిణి విద్యార్థులు ఎంపిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గురువారం ఒంగోలులోని శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఈ ప్రాంగణ ఎంపికలలో 559 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. చెన్నై కేంద్రంగా గలిగిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ టెక్ మహేంద్రకు 145 మంది విద్యార్థులు ఎంపిక య్యారు. మీరు సంవత్సర వేతనము 1.8 లక్షల నుండి 2.2 లక్షల వరకు ఉంటుంది. చెన్నై కేంద్రంగా గలిగిన జుఎజూష్ట్రఘుంఅం అను కంపెనీకి 85 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం 1.8 లక్షలు, బెంగుళూరు కేంద్రంగా గలిగిన W iSTRON అను కంపెనీకి 300 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనము 2.3 లక్షలు, హైదరాబాదు కేంద్రంగా గలిగిన TELE PERFORMANCE అను కంపెనీకి 29 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనము 2 లక్షల నుండి 2.5 లక్షల వరకు ఉంటుంది. సెలెక్ట్ కాబడిన విద్యార్థులు అందరూ మే నెల 15 వ తేదీ తరువాత జాయిన్ అవ్వవలసి ఉంటుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ కళాశాల ప్రారంభించిన సంవత్సరం నుండి డిగ్రీ విద్యార్థులకు డిగ్రీతోపాటు ప్రాంగణ ఎంపికలుకు కావలసిన శిక్షణను మొదటి సంవత్సరం నుండి ఇస్తూ ఇంజనీరింగ్ విద్యార్థులకు పోటీగా డిగ్రీ విద్యార్థులను తయారు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. అందుకే ప్రతి సంవత్సరం శ్రీ హర్షిణి విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులలో ఎక్కువమంది డిగ్రీతో పాటు ఉద్యోగము కూడా సాధించడం జరుగుతుంది అని తెలియజేశారు. ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కవిత, ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, ఏవో ర్యాంకర్స్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ వివెల్, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, క్యాంపస్ ఇంచార్జ్ గిరీష్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**మొదటి పేజీ తరువాయి** అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపు నిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచగుండ్ల వెంకట్రావు, చుండి శ్యాం, బండారు మాధన్, డివిజన్ అధ్యక్షులు వి.తిరపతిస్వామి, పెండ్యాల రోశయ్య, సాయి,షేక్ మౌలాలి, డోలా సుబ్బారావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే ధ్యేయం



**మొదటి పేజీ తరువాయి** రానున్న నవశకమన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి రాష్ట్రంలో దేశంలో అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.

**అడుగడుగునా నీరాజనాలు...**

మార్టూరు నేతాజీ నగర్, రాంనగర్‌లో ఎమ్మెల్యే ఏలూరికి అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. తొలుత శివాలయం వద్ద అడ్డేటి అనిల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరికి గజమాలతో స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై హారతులు హారతులు ఇస్తూ వీర తిలకం దిద్దారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో జరుగుతున్న అన్యాయాన్ని వివరించేలా రూపొందించిన కరపత్రాలను అందజేశారు. ఐదేళ్లలో రాష్ట్రం నష్టపోయిన విధానాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. రానున్న ప్రజా కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలు ఎమ్మెల్యే ఏలూరికి బ్రహ్మరథం పట్టారు.

## జేఈఈ మెయిన్స్‌లో శ్రీ హర్షిణి విద్యార్థినికి 935 ర్యాంకు



ఒంగోలు, మేజర్‌న్యూస్: బుధవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శ్రీ హర్షిణి విద్యార్థిని వల్లెపు రేణుకకు జేఈఈ మెయిన్స్‌లో (పిడబ్ల్యూడి) విభాగంలో ఆల్ ఇండియా 935 వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భాన్ని పురస్క రించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ అతి తక్కువ మంది విద్యార్థులతో ప్రతి సంవత్సరం జేఈఈ మెయిన్స్, నీట్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులను సాధించడం చాలా ఆనం దంగా ఉందని తెలియజేశారు. ఈ విజయాన్ని కారణమైన అధ్యాపకులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

## ముస్లింలను రెచ్చగొడుతున్న వైసిపి



**మొదటి పేజీ తరువాయి** కూడా రోడ్డు ఎక్కారని అన్నారు. సిపిఎస్ రద్దు, దసలవారీ మద్యపాన నిషేధం అని మాట ఇచ్చి మాట తప్పి మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘంలో వైసీపీ బాగా వెనకబడిపోయిందని ఓటమి తప్పదని గ్రహించి ముస్లింలను మభ్యపెట్ట డానికి, భయపెట్టడానికి నానా ప్రయత్నాలు చేస్తుందన్నారు. టిడిపి బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో క్రిస్టియన్లకు ముస్లింలకు నష్టం జరుగుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్రంలోని మైనారిటీలను బెదిరించి మభ్యపెట్టి వారి ఓట్లను కొల్లగొట్టడానికి వైసిపి ప్రయత్నిస్తుందని విజ్ఞులైన ముస్లిం, క్రిస్టియన్ సోదరులు వాస్తవాలను గ్రహించాలని ఎమ్మెల్యే కోరారు. టిడిపి బిజెపితో మొదటిసారి పొత్తు పెట్టుకోవడం లేదని గతంలో అనేకసార్లు పొత్తులో ఉన్న ముస్లింలకు ఎలాంటి నష్టం జరగలేదన్నారు. ముస్లింలపై అనేక దాడులు, దౌర్జన్యాలు, మానభంగాలు, ఆస్తి నష్టాలు చేసిన వైసిపికి ముస్లింల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఎమ్మెల్యే, సీఐ, హెడ్‌కానిస్టేబుల్ వేధింపులు తాలలేక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం వాస్తవ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తే చర్చీలపై, మసీదులపై దాడులు జరుగుతాయని మైనారిటీలకు రక్షణ ఉండదని ఫేక్ వీడియోలతో ప్రచారం చేస్తూ సైకో ఆనందాన్ని పొందుతున్నాడనీ అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే రాజధాని నిర్మాణం తో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని రంజాన్ తోఫా, సంక్రాంతి కానుక, దుల్హన్ పథకం, విదేశీవిద్య లాంటి పథకాలు తిరిగి అమలు అవుతా యన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## పొందూరులో వైసిపికి బీటలు

**మొదటి పేజీ తరువాయి** టిడిపిలోకి చేరుతున్నారు. గ్రామ వైసిపిలో సరైన నాయకత్వం లేకపోవడంతో, ఉన్న చోట నేతల స్వర్థ రాజకీయాలు భరించలేక సైకిల్ ఎక్కుతున్నారు. ఆదిమూలపు సురేష్ పొందూరు ఎస్సీ కాలనీపై దృష్టి సారించకుంటే కాలనీలో ఇంకా మరెన్నీ చేరికలు ఉండే అవకాశం ఉందని స్థానిక వైసిపిలో నేతలు,కార్యకర్తలు ఆవేదనతో చెబుతున్నారు.

**స్వామి సమక్షంలో ఎస్సీ కాలనీ యువత చేరిక**

తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి డా డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సమక్షంలో పొందూరు క్రిష్టియన్ పాలెంనకు చెందిన ముఖ్యమైన వైయస్సార్ పార్టీ నాయకుడు నేతలు టిడిపిలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి స్వామి సాదర స్వాగతం పలికారు. తెదేపా హయంలో పొందూరు క్రిష్టియన్ పాలెం అభివృద్ధి చెందిందని ఆశాభావం వ్యక్తం చేశారు. దాదాపు కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు పూర్తి స్థాయిలో వేయించారని, అలాగే ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. జగన్ దళిత జాతికి తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపా ఎప్పుడూ ఎస్సీల అభ్యున్నతికి పాటు పడుతుందన్నారు. క్రిష్టియన్ పాలెం ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొందూరు గ్రామ తెదేపా నాయకులు ఆనందరావు, మాజీ సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు మల్లెల సుదర్శన్, ఎస్సీ సెల్ నాయకులు తగరం సుమన్, యలమందయ్య, మల్లెల అదేయ్య, అచ్యుత, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకత, నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలి: హసీబ్ ఉర్ రెహమాన్

**మొదటి పేజీ తరువాయి** వద్ద పోలీస్ శాఖ శాంతి భద్రతలు భంగం కలగకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు పరిశీలకులు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీసు గెస్ట్ హౌస్ నందు అందుబాటులో ఉంటారు. ఎన్నికలకు సంబంధించి ఎటువంటి సందేహాలున్నా, జిల్లా ప్రజలు లేదా ఎవరైనా, పోలీసు పరిశీలకులను కలిసి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. శాంతి భద్రతలపై ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, తన ఫోన్ నెంబర్ 9281034495కు సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు ఫోన్ చేసి ఫిర్యాదులు తెలపవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, డిఎస్పీలు కిషోర్ బాబు, రామరాజు, అశోక్ వర్ధన్, బాల సుందరం, సిహెచ్ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కులు ర్యాంకులు కన్నా వ్యక్తిత్వం ముఖ్యం: డాక్టర్ పీసీ సాయిబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పిల్లల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి చదువులు దోహదపడాలి. మార్కులు, ర్యాంకుల ప్రాధాన్యత తగ్గాలి. వారి చదువులు అర్థవంతంగా ఉండాలి. అవగాహన ప్రధానంగా విద్యాభ్యాసం జరగాలి. బాపట్ల పట్టణం రైలుపేట లోని బెస్ట్ చైల్డ్ స్కూల్ 10వ వార్షికోత్సవం కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైతన్య కళాశాలల ప్రిన్సిపాల్స్ వేణుగోపాల్, మోహన్ రావు లు ప్రసంగించారు. విద్యార్థులకు జరిపిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకుముందు స్కూల్ డైరెక్టర్ వడ్లమూడి వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు పరంపర



దర్శి, మేజర్‌న్యూస్: వై.సి.పి నుండి టిడిపిలోకి ప్రతి రోజు వందల సంఖ్యలో వై.సి.పిని వీడి టిడిపిలో చేరుతు న్నారు. వైకాపా నాయకులకు ఓటమి భయం పట్టుకుందని, దీనితో కూటమి నాయకులపై అసత్య ప్రచారాలు, దాడులు చేస్తున్నారని ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు. దర్శిలోని ఆయన నివాసంలో దర్శి పట్టణానికి చెందినటువంటి తలారి గురునాథం, గుడిపాటి గుర య్యా మరో 10కుటుంబాలు వైసీపీని వీడి తెలుగు దేశం లో కి డాక్టర్ లలిత్ సాగర్ సమక్షంలో చేరారు. జగన్‌ను ప్రజలు నమ్మటం లేదని, ఆయన ఇచ్చిన వాగ్దానాలు లో 85 శాతం నెరవేర్చలేదు అన్నారు.ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్ తలారి కోటయ్య తదితర నాయకులు పాల్గొన్నా రు.

## వేమూరు నియోజకవర్గం నుంచి 14 మంది అభ్యర్థులు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: నామినేషన్ల పర్వం ముగిసే నాటికి వేమూరు నియోజకవర్గంలో నుంచి 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంత రాయుడు తెలియజేశారు. గురువారం నామినేషన్లు చివరి రోజు 9 నామినేషన్లు దాఖలయ్యాయన్నారు.కట్టె పోగు విజయకుమార్ పిరమిడ్ పార్టీ, వరికుటి అశోక్ బాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నక్కా ఆనందబాబు, గౌతమ్ వరికుటి ఇండిపెండెంట్ అభ్యర్థిగా,దూరు భాగ్యరాజ్ జై భారత్ పార్టీ అభ్యర్థిగా,బూరగ సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ, ఎల్లమాటి శ్యాం ప్రసాద్ జై భీమ్ పార్టీ,చేబ్రోలు బోడియ్య ఇండిపెండెంట్ అభ్యర్థిగా, తమనం భూషణం సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా,గద్దె విజయలక్ష్మి ఇండిపెండెంట్ అభ్యర్థిగా, నాయుడు నిఖిల్ కృష్ణ ఇండిపెండెంట్ అభ్యర్థిగా,గొరిగ పూడి స్టీవెన్ బిఎస్పీ అభ్యర్థిగా, శరత్ బాబు కనపర్తి ఇండిపెండెంట్ అభ్యర్థిగా,రవీంద్రబాబు జడ జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా, పాముల విజయ్ కుమారి లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగిం దన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు డమ్మీ సీట్లను అదనంగా వేయడం జరిగిందని వివరించారు. శుక్రవారం నుంచి నామినేషన్ పరిశ్రమలు జరుగుతుందని ఎన్నికల అధికారి వసంతరాయుడు తెలియజేశారు.

# కోలాహలంగా అశోక్ బాబు నామినేషన్





వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు నామినేషన్ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి వరికూటి నామినేషన్ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.గురువారం ఉదయం చిలుమూరులోని శ్రీ రామేశ్వరాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించుకుని బయలుదేరిన అశోక్ బాబు కొల్లూరు గాంధీ నగర్ ఎస్టి కాలనీ వద్దకు చేరుకుని కాలనీ వాసుల ఆశీస్సులు తీసుకుని అక్కడ నుంచి పార్టీ శ్రేణులతో ర్యాలీగా బయలుదేరారు.భారీ స్థాయిలో పార్టీ నాయకులు,కార్యకర్తలు మోటార్ సైకిళ్లు,వాహనాల్లో తరలి వచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీగా వేమూరు చేరుకున్న వరికూటి అశోక్ బాబు మెయిన్ రోడ్ లోని బాబు జగ్జీవన్ రామ్,పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడ నుంచి పార్టీ శ్రేణులతో పాదయాత్రగా తహసిల్దారు కార్యాలయం వరకు చేరుకున్నారు. అనంతరం తహసిల్దారు కార్యాలయానికి వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన పార్టీ శ్రేణులతో వేమూరు లోని రోడ్లు అన్ని జనసంద్రంగా మారాయి. భారీగా బాణసంచా మరియు బారి పూలమాలతో అశోక్ బాబుకు స్వాగతం పలికారు.పార్టీ శ్రేణులు ఉత్సాహంతో కదం తొక్కుతూ కోలాహలంగా నామినేషన్ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ,ఈఎన్నికలు ప్రజలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధం లాంటిదన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వేమూరు నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో దిగుతున్నారని, నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన ప్రజలను చూస్తేనే తన గెలుపు ఖాయం అయిందని దీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని ఎన్నికల్లో గెలిపించకపోతే తమకు అందే సంక్షేమ పథకాలు రావేమో అని ప్రజలు భయాందోళనలో ఉన్నారని ఖచ్చితంగా ప్రజలు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి తీసుకొస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ వారు ఎన్నికల్లో ప్రజలను అనేక ప్రలోభాలకు గురి చేస్తున్నారని,ఇతర దేశాల నుంచి వచ్చిన ఎన్నారైలు డబ్బు వెదజల్లి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకువచ్చే విధంగా నిర్ణయానికి వచ్చినట్లు గుర్తు చేశారు.తన నామినేషన్ కార్యక్రమానికి వచ్చినటువంటి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నామినేషన్ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి,మోపిదేవి వెంకటరమణ,మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి,బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, పార్టీ సీనియర్ నాయకులు వరి కూటి అమృతపాణి,వంగవీటి నరేంద్ర,వివిధ స్థాయిలలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మా నాన్నను గెలిపించండి: ఎరిక్షన్ బాబు కుమార్తె చెల్సియా





యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి అని యర్రగొండపాలెం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు కుమార్తె చెల్సియా ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. యర్రగొండపాలెం తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమిని ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తన తండ్రి ఎరిక్షన్ బాబుని ఆదరించి గెలిపించాలని కోరారు. ఆమె తండ్రి ప్రజల అవసరం కష్టం తెలిసిన వాడని ఈ ప్రాంతానికి ఏమికావాలో ప్రతి గ్రామం తిరిగి తెలుసుకున్న ప్రజల మనిషి అని ప్రతి ఒక్కరూ తన తండ్రిని ఆశీర్వాదించాలని చేతులు జోడించి ఆడిగారు. ఒంగోలు టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తన తండ్రిని ఆదరించి చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. గురువారం యర్రగొండపాలెం పట్టణంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. చెల్సియాకు ఓటర్లు ఘంగా హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి టీడీపీ పథకాలతో పాటు వైసీపీ వైఫల్యాలను వివరించారు. రాష్ట్రంలో సైకో పాలనను ఓటుతో తరిమికొడదమని అన్నారు. పులివెందుల తరువాత పులివెందుల అని చెప్పుకునే ఈ యర్రగొండపాలెం వైసీపీ కంచుకోట కాదని నిరూపించాలి అంటే ప్రతి ఒక్కరూ ఓటుతో సమాధానం చెప్పాలని ప్రచారం చేస్తున్నారు.టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రంలో యువతకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు.

**ఓటర్లు మేలుకోవాలి... వైసీపీని తరిమి కొట్టాలి......**

సమాజంలో ఉన్న కులం, మతం, వర్గాలు, ప్రాంతాల సమస్యలను తొలగించే విధంగా నేటి యువత కృషి చేయాలని అటువంటి బాధ్యతలను తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెల్సియా సూచించారు.సమాజం ముందుకు పోవాలంటే మార్పు సహజమని అన్నారు. దీనికి మనమందరం చంద్రబాబుకు తమ వంతు తోడ్పాటును అందించాలని సూచించారు. తద్వారా భావితరాల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని ప్రచారంలో దూసుకుపోతున్నారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటువేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. అలాగే సమాజాభివృద్ధిలో కూడా మార్పు కోరుకునే వాళ్లలో నేను ముందుంటరన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపాను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలు వైకాపాను నమ్మే పరిస్థితులలో లేరని, ఇచ్చిన హామీలు ను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసారని దర్శి దర్శి నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా లలిత్ సాగర్ మాట్లాడుతూ తోబుట్టువులుకు న్యాయం చేయలేని జగన్ రాష్ట్రంలోని మహిళలకు ఏమి న్యాయం చేస్తారని అన్నారు. ముండ్లమూరు మండలం, మారేళ్ళ గ్రామ పంచాయతీకి చెందినటువంటి చిరుమామిళ్ల సుబ్బారావు, దోప్పలపూడి శ్రీను, కంచర్లగుట్ల ఈశ్వరరావు, ఎల్లంపల్లి శ్రీను, పొదిలి సాంబమూర్తి, బత్తుల నరసింహ, బత్తుల కృష్ణ వాలంటీర్, పళ్ళ లక్ష్మీనారాయణ వైసీపీని వీడి దర్శి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ భర్త డాక్టర్ కడియాల లలిసాగర్ సమక్షంలో టిడిపిలో చేరారు. తెలుగుదేశంలోకి ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ అధ్యక్షులు సుంకర రాఘవరెడ్డి, పంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జార్జి ఇంజనీరింగ్ కళాశాల ఉచిత బస్ సౌకర్యం

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మార్కాపూర్ కేంద్రంగా నిర్వహిస్తున్న పాలిసెట్ - 2024 పరీక్ష కు వివిధ ప్రాంతాల నుండి విద్యార్థుల సౌకర్యార్థం ఉచిత బస్ సౌకర్యం కల్పి స్తున్నట్లు కళాశాల కార్యదర్శి ఆదిమూల పు విశాల్ తెలియజేశారు. బస్‌లు గిద్దలూ రు, దోర్నాల, మార్కాపురం నుంచి వివిధ పరీక్షా కేంద్రాలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ సౌక ర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి వారు కోరారు. వివరాలకు గిద్దలూరు ప్రాంతం వారు (ఉదయం 7 గంటలకు) పుష్పాకుమార్ 738 662 6904 వెంకటేశ్వరరా వు 8499 982 123, దోర్నాల(ఉద యం 8.30) పరిసర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు ఖాధర్ ఖాన్:824 739 8357, యర్రగొం డపాలెం (ఉదయం 8 గంట లు) విద్యార్థులు సు రేష్‌కుమార్ 9966010015 త్రిపురాంతకం (ఉదయం 8.30 గంటలు) హైయర్ జయదేవ్ 90 000 9413 6)లను సంప్రదించాలి. వివరాలకు జార్జి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల డాక్టర్ రాజ బాబు 950 55 18286 సంప్రదించవచ్చని తెలిపారు.

## జేఈఈ -మెయిన్స్ లో మెరిసిన భట్టిప్రోలు విద్యార్థి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: జేఈఈ -మెయిన్స్ గురువారం విడుదలైన ఫలితాలలో విజయవాడ నారాయణలో ఇంటర్మీడియట్ చదివిన భట్టిప్రోలు విద్యార్థి వేల్పూరి తనిష్క్(ఎపిపి. నె %0%: 24031004 33 39)98.90 పెర్సెంటిలే తో ఆలిండి యా ఓపెన్ కేటగిరీలో 17616వ ర్యాంకు,ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీలో 2675 వ ర్యాంకు సాధించాడని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసారు. ఇంతటి ఘన విజయాన్ని సాదింపచేసిన విజయవాడ(శ్రీకరీ భవన్, పోరంకి)నారాయణ యాజమాన్యానికి విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.వేల్పూరి తనిష్క్10వ తర గతి వరకు అద్దేపల్లి లోని లోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగించి, నేడు వెలువడిన జేఈఈ మె యిన్స్ ఎగ్జామ్స్ లో 98.9 పర్సంటే యల్ తో ర్యాంకు పొందినందుకు కరస్పాండెంట్ విద్యార్థి తనిష్క్‌ను అభినందించారు.

## వరి కూటిఅశోక్ బాబు నామినేషన్ కు తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు



కొల్లూరు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి వరి కూటి అశోక్ బాబు నామినేషన్ కు వేమూరు నియోజకవర్గ వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో అభ్యర్థి అశోక్ బాబు ఆధ్వర్యంలో గురువారం కొల్లూరు నుండి వేమూరు తరలి వెళ్లారు. కొల్లూరు బస్టాండ్ సెంటర్లో బొద్దులూరుపాడు గ్రామ సర్పంచ్ గుర్రం మురళి, సోషల్ మీడియా కన్వీనర్ మత్తె సురేష్ ల ఆధ్వర్యంలో భారీ కటౌట్, గజమాలతో అభ్యర్థి అశోక్ బాబుకు ఘన స్వాగతం పలికారు అశోక్ బాబు వెంట రేపల్లె మాజీ శాసనసభ్యులు దేవినేని మల్లికార్జున్, నియోజవర్గ వైసీపీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## 14 నామినేషన్ పత్రాలు ఆర్ఓకు అందజేత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 112 గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి ఆఫీస్ నందు గురువారం టిడిపి అభ్యర్థిగా ముత్తుముల అశోక్ రెడ్డి తరుపున దప్పిలి విజయ భాస్కర్ రెడ్డి మూడవ సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి తరుపున చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మూడో సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల పెద్ద రంగస్వామి రెండవ సెట్ నామినేషన్ దాఖలు. సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా నాగమణి అడపాల ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా ఇసుకల జయరాజ్, రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మిగిలిన 9 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులుగా, ఇతర పార్టీ నాయకులు కూడా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

## ఉగ్రను కలిసిన వగ్గంపల్లి టిడిపి నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డిని వగ్గంపల్లి టిడిపి నేతలు కలిశారు. అమరావతి గ్రౌండ్ లోని టిడిపి కార్యాలయంలో గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సమ యం 18 రోజులు మాత్రమే ఉందని కలసి కట్టుగా పని చేసి వగ్గంపల్లి పంచాయతీ పరిధిలో అఖండ మెజారిటీ తీసుకు వచ్చేందుకు కృషి చెయాలన్నారు. పార్టీ కోసం కష్ట పడి పని చేసే వారికి అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్ర మంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బైరెడ్డి నాగార్జున రెడ్డి, సూర్య రిపోర్టర్ ఉప్పుగండ్ల రమేష్, బీసీ సెల్ మం డల అధ్యక్షులు డేగా నాగరాజు, రావి నాగా ర్జున, ఎలికా నాగేషులు, పారా వెంకటేశ్వర్లు, పాముల పాటి రమణ య్య పాల్గొన్నారు.

## వైసీపీలోకి అంబవరం వార్డు మెంబర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలం అంబవరం పంచాయతీ టీడీపీ 9వ వార్డు మెంబెర్ చిన్న నరసింహులు, అనుచరులు పార్టీని వీడి గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, వైసీపీ అభ్యర్థి సమక్షంలో గిద్దలూరు మాజీ ఎంపీపీ కడప వంశిధర్ రెడ్డి, పంచాయతీ వైసీపీ నాయకులు శిరిపి నారాయణ రెడ్డి నాయకత్వంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా కేపీ నాగార్జున రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గిద్దలూరులో వైసీపీ గెలుపుకు కృషి చేస్తామన్నారు.

## వైసీపీకి మద్దతు తెలిపిన బేల్దారి, హమాలీల సంఘం సభ్యులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మండలానికి చెంది న బేల్దారి, హమాలీల సంఘం సభ్యులు వైసీపీ ప్రభుత్వానికి, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి నాయకత్వానికి బేల్దారి సురేష్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా వారికి వైసీపీ కండువాలు కప్పి కుందూరు నాగార్జున రెడ్డి కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు కృషి చేస్తామన్నారు.

# అట్టహాసంగా దద్దాల నామినేషన్





కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ గురువారం అట్టహాసంగా జరిగింది. నియోజకవర్గంలోని 6 మండలాల నుండి వైసీపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దద్దాల నారాయణ యాదవ్ ర్యాలీ స్థానిక వైఎస్సార్ సిపి కార్యాలయం వద్ద నుండి బొడ్డు చావిడి, ఒంగోలు బస్టాండ్ మీదుగా పామూరు బస్టాండ్ చర్చి సెంటర్‌కు చేరుకుంది. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, సాయిబాబా ఆలయం, రామాలయం, మసీదు, పామూరు బస్టాండ్ సెంటర్‌లో గల చర్చిలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. ప్రచార రథంపై దద్దాల నారాయణ యాదవ్, జడ్పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, వైసీపి జిల్లా అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి, పీడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఆశీనుల య్యారు. దద్దాల వైసీపి శ్రేణులకు అభివాదం చేస్తూ ఫ్యాన్ చేతితో తిప్పుతూ ఉత్తేజ పరుస్తూ కొనసాగారు. అడుగడుగునా మహిళలు ,వైసీపి శ్రేణులు, అభిమానులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. చర్చి సెంటర్ కూడలిలో భారీ గజమాల వేసి స్వాగతం పలికారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, మున్సి పల్ వైస్ చైర్మన్ పులి శాంతి, కౌన్సిలర్లు దేవకీ రాజీవ్, రామనబోయిన శ్రీనివాస్, సత్యవతి, సతీష్, చింతం శ్రీను, జడ్పిటీసిలు ఎమ్ కస్తూరిరెడ్డి, గుంటక తిరుప తిరెడ్డి, మేకల శ్రీను, ఓకే లక్ష్మి కాంతం, చప్పిడి సుబ్బ య్య, ఎంపిపిలు దంతులూరి ప్రకాశం, గాయం సావి త్రి, గంగసాని లక్ష్మి, రామన మహాలక్ష్మి, జఫన్యా, వైసీపి నాయకులు వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే మాలకొం డారెడ్డి పాల్గొన్నారు.

# కన్న కూతురిని గుడి బయట వదిలి వేసిన కసాయి తల్లి

- బాలసదనం సంరక్షణలో బాలిక
- అంగన్వాడి కార్యకర్త ఉమాదేవి శివకుమారి సహకారంతో



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబుద్ధులే నేర్పించడమే కాదు సమాజ సేవలో కూడా ముఖ్య భూమిక పాత్రలు పోషిస్తున్నారు.ఎవరైనా అనాథలుగాఆపదలో ఉన్న పిల్లలను అక్కున చేర్చుకుని మేము ఉన్నాం అని వారి బంగారు భవిష్యత్తు బాటలకు పునాదులు వేస్తున్నారు. అందుకు ఉదాహరణ ఇది : బాపట్ల జిల్లా పిట్ల వానిపాలెం మండలంలోనిఅల్లూరు లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ తిరుణాల మహోత్సవంలో బుధవారం రాత్రి అంజలి అనే ఓ మైనర్ బాలిక పేగు తెంచుకొని పుట్టిన కన్న బిడ్డను ఓ కసాయి కన్నతల్లి అంజలి చేతిలో 20 నోటు పెట్టి గుడి బయట వదిలిపెట్టి నువ్వు మాకు వద్దు అంటూ ఆటో ఎక్కి వెళ్లిపోయిందని బాలిక అంజలి చెప్పిన మాటలు చూపరులను కంటతడి పెట్టిస్తున్నాయి. పాప అంజలి మాటల్లోనే విందాం మాదికర్లపాలెం అని తండ్రి పేరు సాంబయ్య బేల్దారు తాపీ పని చేస్తాడుతల్లి పేరు చెంచమ్మఒక చెల్లి తమ్ముడు కూడా ఉన్నారనిమా అమ్మ తిరణాలకుఅని తీసుకుని వచ్చి వదిలిపెట్టి ఆటోలో వెళ్లిపోయిందనిఆ చిన్నారి గుండె చాటు బాధను చెప్పుకోలేక ఆ లేత మనసు తల్లిదండ్రుల ప్రేమకు చెల్లి తమ్ముడ అనురాగ ఆప్యాయతకుకోసం ఈ లేత మనసు తల్లడిల్లి పోయిందని చెప్పవచ్చు ఈ పాప అంజలి ఒంటరిగా గుడి దగ్గరే బిక్కుబిక్కుమంటూ ఉండటం గమనించిన బూరలు అమ్ముకునే ఓ మహిళ ఈ పాపను చేరదీసి తనతోపాటు తీసుకు వెళ్లందుకు ప్రయత్నించగా ఈ పాప రాను అని అడ్డు తిరగటం ఈ విషయాన్ని గమనిస్తున్న అల్లూరు గ్రామస్తులు కొందరు పాపను ప్రశ్నించడంతో అసలు విషయం బయటపడింది. ఈ విషయాన్ని (చరణవాణి) ఫోన్ ద్వారా తుపాకుల వెంకటేశ్వర్లు అనే పౌరుడు తెలియజేయగా ఈ విషయాన్ని అల్లూరు గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలుగా విధిలు నిర్వహిస్తున్న ఉమాదేవి శివకుమారికి దృష్టికి తీసుకురావడం రాత్రి 10 గంటలు సమయం అయిన వెంటనే స్పందించిన అంగన్వాడీ కార్యకర్తలు ఉమాదేవి శివకుమారి బాలిక అంజలిని స్వాధీనం చేసుకుని సంరక్షించారు. ఈ విషయాన్ని అంగన్వాడి జిల్లా స్థాయి అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లగా బాపట్ల బాలసదనంబాలికల సంరక్షణ లో చేర్పించారు.సమాజ సేవలో కూడా మేము అందరికన్నా ఒక అడుగు ముందే ఉంటాము అంగన్వాడి కార్యకర్తలు ఉమాదేవి శివకుమారి నిరూపించారు.ఇది కథ నిస్వార్థం లేనినిజమైన అంగన్వాడి సేవలు అని ప్రజలు పలువురు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## ముగిసిన ఎన్నికల నామినేషన్ దాఖలు ప్రక్రియ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గానికి చివరి రోజు 17 నామి నేషన్ లు దాఖలు అయ్యాయి. వివిధ రాజకీయ పార్టీల పార్లమెంట్ నియోజ కవర్గం అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషాకు గురువారం సమర్పించారు. నామినేషన్ ముగింపు రోజున ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ కలెక్టరేట్‌కు చేరుకుని నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఏ ఆర్ ఓ లు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై కళాజాత



కనిగిరి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలో గురువారం స్వీప్ నోడల్ అధికారి బి.శ్రీరాములు, కనిగిరి మున్సిపల్ కమిషనర్ రంగారావు, తహశీల్దార్ ఆవుల సురేష్ బాబు పర్యవేక్షణలో మేలుకొలుపు కళజాత బృందం వారిచే ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని నాటికలు, పాటల ద్వారా చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వంద శాతం ఓటింగ్ జరగాలన్నారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి బి.శ్రీరాములు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అతి బలమైన ఆయుధం అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు శాతాన్ని పెంచడానికి ఓటు హక్కు ఓటు వినియోగంపై మేలుకొలుపు కళజాత ద్వారా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులతో పాటు బి.ఎల్.ఓలు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు, మేలుకొలుపు కళాజాత బృందం సభ్యులు సి.హెచ్.వెం కటేశ్వర్లు, సి.హెచ్.నాసర్ బాబు, ఎన్.శ్రీనివాసరావు, పి.రా జా, జి.ఏడుకొండలు,పి.వెంకటశివ, ఎస్.కె.కరీముల్లా, ఎస్.కె.బాషా,టి.ఆశా జ్యోతి, ఎ.సుందరి సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన పోలేరమ్మ తిరునాళ్ల



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగనలో గురువారం స్థానిక పాలేరు నది ఒడ్డున వెలసిన పోలేరమ్మ తిరునాళ్ల ఘనంగా జరిగినది. బుధవారం రాత్రి నుంచి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కలశం ఊరేగింపు తాడివారిపల్లి నుంచి పోలేరమ్మ గుడి వరకు తప్పెట్లు తాళాలతో గ్రామస్తులు భారీగా పాల్గొని ఉత్సవాన్ని తిలకించారు. మండలంలోని కంకణంపాడు, అగ్రహా రం, గోకులం, గన్నవరం, రామలింగా పురం, రామగోపాలపురం మొగులూరు తదితర గ్రామాల నుంచి భారీగా భక్తులు అమ్మవారిని మొక్కుబడులు తీర్చుకున్నారు. తిరునాళ్లకు స్థానిక ఎస్సై శివ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# దద్దాల నామినేషన్‌కు తరలివెళ్లిన వైఎస్ఆర్సిపి నాయకులు



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: వైయస్సార్ పార్టీ కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్‌కు తరలివెళ్లిన వైఎస్ఆర్సిపి ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డితో కలసి వెలిగండ్ల నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు భారీ స్థాయిలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ జెడ్పిటిసి రమన తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప, నాగూర్ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, జాలపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, గుడిపాటి పల్లి సర్పంచ్ దంపతులు కటికల రిబ్కా, వెంకటరత్నం, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, దాదా సోమయ్య, పాణ్యం మురళి, మండలంలోని ప్రతి పంచాయతీ నుండి భారీగా వైసిపి కార్యకర్తలు, నాయకులు ర్యాలీకి బయలుదేరి వెళ్లారు.

## వైకాపాను గద్దె దించే శక్తి మహిళలదే

**- గొట్టిపాటి ఝాన్సీ**

పంగులూరు, మేజర్ న్యూస్: జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడి, వైయస్సార్సీపీని గద్దె దించే శక్తి మహిళల కే ఉందని అద్దంకి ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. మండలంలోని బైట మంజులూరు గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా సతీమణి గొట్టిపాటి ఝాన్సీ గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు .సూపర్ సిక్స్







పథకాలను వివరిస్తూ తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో మహిళలకు చేకూరే లబ్ధిని వివరిస్తూ మహిళల సమస్యలను తెలుసు కుంటూ ప్రచారం నిర్వహించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గొట్టిపాటి రవికుమార్ ను,బాపట్ల ఎంపీ అభ్యర్థిగా టి కృష్ణ ప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించి అద్దంకి నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు అవ్వా లని అన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి ఝాన్సీ మాట్లాడుతూ అయిదేళ్ల జగన్ రెడ్డి అరాచక పాలనతో ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసిన వైకాపాను గద్దె దించే శక్తి మహిళలకే ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే మహిళలకు న్యాయం జరుగుతుందని అన్నారు .టిడిపి 'మహాశక్తి' పథకాల ద్వారా మహిళల కోసం నాలుగు కార్యక్రమాలు అమలు చేయనుందని ,ప్రతి మహిళకు నెలకి రూ.1500, ఇంట్లో పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15000, 'దీపం' పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం. ప్రతి ఇంటికి కుళాయి సౌకర్యం కల్పించి సురక్షితమైన మంచినీళ్లు. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు .మహిళలను మహాశక్తులుగా తీర్చిదిద్దడమే తెలుగుదేశం పార్టీ విధానమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు టిడిపి,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి



పంగులూరు, మేజర్ న్యూస్: అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ మండలంలో పలు కార్యక్రమంలో హాజరయ్యారు. రామకూరు గ్రామ వాస్తవ్యులు తొట్టెంపూడి చంద్రశేఖర రావు శ్రీమతి నాగమల్లేశ్వరి (మాజీ సర్పంచ్) దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై వధువు అపర్ణ'ను



ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కశ్యాపురం గ్రామ తెలుగు దేశం పార్టీ నేత ధూళిపాళ్ల రాజేష్ మాతృమూర్తి రాజ్య లక్ష్మి నిర్యాణమునకు ఎమ్మె ల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కందుల నారాయణరెడ్డి నామినేషన్

**- నామినేషన్‌లో మాగుంట రాఘవరెడ్డి, ఇమ్మడి కాశీనాథ్, పి.వి. కృష్ణారావు**









మార్కాపురం, మేజర్‌న్యూస్: ఉమ్మడి కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీకి చెందిన మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నామినేషన్ కార్యక్రమం గురు వారం జరిగింది. ముందుగా పట్టణంలోని స్థానిక కందుల నారాయణరెడ్డి నివాసం నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి, ఉమ్మడి కూటమిలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ నాయకులు పి.వి.కృష్ణారావు, తదితరులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీలో కూడా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి మరియు మార్కాపురం జిల్లా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలంటే నారా చంద్రబాబు నాయుడుతో మాత్రమే అవుతుందని తెలిపారు. అంతేకాకుండా తెలుగుదేశం ప్రభుత్వము ఏర్పాటు అయిన వెంటనే చంద్రబాబు చేపట్టినటువంటి సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులుగా పోటీ చేస్తున్నటువంటి నన్ను ప్రతి ఒక్కరూ మీ రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సారధ్యంలోనే సంక్షేమ ప్రభుత్వం







దొనకొండ, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న ఎన్నికల అనంతరం రాష్ట్రంలో చంద్రబాబు సారధ్యంలో నిజమైన సంక్షేమ ప్రభుత్వం రాబోతుందని దర్శి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని గంగదేవిపల్లి పెద్దన్నపాలెం ఆరవల్లిపాడు తెల్లవాడు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జోడు గుర్రాల పరిగెడతాయని వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధి కారంలోకి రాగానే పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. రైతులకు ప్రతి ఏడాది పెట్టుబడి సాయం కింద రూ.20వేలు అందిస్తారు అన్నారు. అంతేకాకుండా మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. మా తాత నాన్న స్ఫూర్తితో దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తానన్నారు. మీ ఇంటి ఆడబిడ్డ గా మీ ముందుకు వచ్చానని ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. దర్శి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యేగా నాకు ఒంగోల్ ఎంపీగా మాగుంట శ్రీనివాస్ రెడ్డికి సైకిల్ గుర్తుపై మీ పవిత్రమైన ఓటును వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఆమెకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీలను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్





పంగులూరు, మేజర్ న్యూస్: ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన 120 సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసి ఎస్సీ ఎస్టీలను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ అని ఉమ్మడి కూటమి అద్దంకి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కుమారుడు గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు. మండలంలోని తూర్పు తక్కెళ్లపాడు గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ మద్దతుగా తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెదేపా అధికారంలోకి రాగానే చేకూరే లబ్ధి గురించి వివరిస్తూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిం చారు.

ఈ సందర్భంగా హర్షవర్ధన్ మీడియాతో మాట్లాడుతూ మద్యనిషేధం చేసి ఓట్లడుగు తానన్న వ్యక్తి మందు బాబు లను 20 ఏళ్ల పాటు బ్యాంకులకు తాకట్టు పెట్టాడు,తయారయ్యే మద్యం, అమ్మి బోయే మద్యాన్ని కూడా తాకట్టు పెట్టి వడ్డీకి డబ్బులు తెచ్చుకున్నాడు,నాసిరకం మద్యం తాగించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడాడు. విద్యుత్ ఛార్జీలు పెంచనని అధికారంలోకి వచ్చి 64 వేల కోట్ల విద్యుత్ భారాన్ని దశలవారీగా 9సార్లు పెంచి ప్రజల నడ్డివిరిచారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లు దారి మళ్లించారు. ఎస్సీ ఎస్టీ లకు చెందిన 120 సంక్షేమ పథకాలను రద్దు చేసి రద్దుల ముఖ్యమంత్రి గా జగన్ రెడ్డి చరిత్ర కెక్కాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

# గజమాలలతో అనగానికి ఘనస్వాగతం

## గ్రామాలలో అనగానికి బ్రహ్మరథం - టిడిపితోనే గ్రామాల అభివృద్ధి





రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలోనే గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి జరిగిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని ఉలు పాలెం, నల్లూరిపాలెం, పోటుమేరక తుమ్మల గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. ప్రతి గ్రామంలో గజమాలలతో అనగానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున హారతులిచ్చి ఆశీర్వదిం చారు. మా పల్లెలు మెచ్చిన నాయకుడు అనగాని అంటూ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నల్లూరి పాలెం గ్రామంలో ప్రవేశించిన అనగాని ప్రజల ఆశీస్సుల నడుమ, గ్రామ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. స్థానిక రామాల యంలో ప్రత్యేక పూజలు చేసిన అనగాని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమన్నారు. సైకో పాలనలో రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిదన్నాని ఆరోపించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలు యువకులు రైతులు నిరుద్యోగులకు ఎంతో ఉపయుక్తమన్నారు. ఈ మేరకు సూపర్ సిక్స్ పథకాలను వివరించి కర పత్రాలను అందజేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పంతాన్ని మురళీ ధరరావు, వెనిగళ్ళ సుబ్రమణ్యం, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసం శెట్టి మహేష్, ధర్మతేజ, గొట్టిపాటి మహేష్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ

### నియోజకవర్గ ప్రజలే తన కుటుంబం.. అభివృద్దే ఆశయం

### సైకో పోవాలి... సైకిల్ రావాలి - ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్




నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మూడోసారి టిడిపి జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నామినేషన్ మహొత్సవానికి పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు తనకు లభించడం మరువలేనిది అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బుధవారం అట్టహాసంగా నామినేషన్ ఘట్టం ముగిసింద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం ఉమ్మడి కూటమి సభ్యులు నిర్వహించే కార్యక్రమాలకు ప్రజల నుండి వస్తున్న స్పందన చూస్తుంటే రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుతున్నట్లుందని తెలిపారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఉపయోగించుకోవా లన్నారు. ఓటు వేయటం మన బాధ్యత అని, మీ కుటుంబ సభ్యుడిగా భావించి ఓటు వేయాలని అభ్యర్థించారు. 2014-19 ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించారని చెప్పారు. చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో రేపల్లె పట్టణాన్ని అభివృద్ధిలో పరుగు పెట్టించానని గుర్తు చేశారు. ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధిని మరలా చేసే అవకాశం 2024 ఎన్నికల్లో తనకు ఇవ్వాలని కోరారు. చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో మూడోసారి నియోజకవర్గంలో పోటీ చేస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో యువత భవిష్యత్తు కోసం ఖచ్చితమైన ప్రణాళికతో కూటమి ఎన్నికలకు సిద్ధమైందని వివరించారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, టిడిపి నాయకులు తాత ఏడుకొండలు వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, ధర్మతేజ, జీవి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

### మండలని అభివృద్ధి చేసింది గొట్టిపాటి కుటుంబమే

### ప్రజల నమ్మకానికి అనుగుణంగా నడిచే కుటుంబం గొట్టిపాటిదే:భరత్

### గొట్టిపాటికి వేముల ప్రజలు బ్రహ్మరథం



ముండ్లమూరు మేజర్‌న్యూస్: గ్రామాలు దేశానికి పట్టు కొమ్మలు అని అటువంటి పంచాయతీ రాజ్ వ్యవస్థ ను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, గ్రామాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం అని దర్శి నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సోదరుడు గొట్టిపాటి భరత్ అన్నారు. మండలంలోని కమ్మ వారి పాలెం, రాజ గోపాల్ రెడ్డి నగర్, వేముల గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ముండ్లమూరు మండలం మార్టూరు నియోజకవర్గం లో ఉండగా గొట్టిపాటి కుటుంబ మే అభివృద్ధి చేసినంద్దన్నారు. మా కుటుంబాన్ని కి ముండ్లమూరు మండలం అంటే అమిత మైన ప్రేమ అని ముండ్లమూరు మండలం లోని ప్రజలందరు మా కుటుంబ సభ్యులు అని మా తాత గొట్టిపాటి హనుమంత రావు, మా నాన్న నరసయ్య, మా బాబాయి రవి కుమార్ ను ఆదరించినట్లు మా గొట్టిపాటి లక్ష్మి ని ఆదరించాలని కోరారు. గొట్టిపాటి కుటుంబ సభ్యులు కు వేముల ప్రజలు బ్రహ్మ రధం పట్టారు.

**దర్శి నియోజకవర్గంలో...**

ముండ్లమూరు మండలం, వేముల లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గొట్టిపాటి భరత్ ఈరోజు సాయంత్రం దర్శి నియోజకవర్గంలో లితన సోదరి టీడీపీ, జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్దిని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఘన విజయాన్ని కాంక్షిస్తూ నేడు ముండ్లమూరు మండలంలోని వేము లలో ఇంటి ఇంటికి తిరిగి గొట్టిపాటి భరత్ ప్రచారం చేశారు.

## గిద్దలూరును అభివృద్ధి చేసే బాధ్యత నాదే

### - ఇంటింటి ప్రచారంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదే అని ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం నుండి చిన్న మార్కెట్, గణేష్ నగర్, అమ్మవారిశాల వరకు ఇంటింటికి తిరిగి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో గిద్దలూరు పట్టణంలో ఎంతో అభివృద్ధి చేశానని పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించానని, తాను గిద్దలూరు స్థానికుడనని గిద్దలూరు అంటే తనకు ఎంతో మమకారం ఉందని, నియోజకవర్గ ప్రజలంతా నా కుటుంబ సభ్యులని వారి సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యం అని అన్నారు.

రాష్ట్రంలోనూ, నియోజకవర్గాల్లో అభివృద్ధి జరగాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమని మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు స్థానికుడనైన తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసరెడ్డి గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపి అభ్యర్ధి కొప్పుల రాజు పర్యటనను విజయవంతం చేయండి

### కందుకూరు నియోజకవర్గంలో ఐదు రోజులు పర్యటన - కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాహుల్‌గాంధీకి అత్యంత సన్నిహితులు, మాజీ నెల్లూరు జిల్లా కలెక్టర్, నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా నేటి నుండి ఐదు రోజుల పాటు కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో విస్తృత పర్యటన జరుగు తుందని రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ తెలియజేశారు. కొప్పుల రాజు పర్యటనను విజయవంతం చేయాలని గురువారం పత్రికా ప్రకటన ద్వారా కోరారు. కొప్పుల రాజు కలెక్టర్‌గా ఉన్న సమయంలో సంపూర్ణ అక్షరాస్యత కోసం సుమారు 70 వేల వాలంటీర్లద్వారా పది నెలల పాటు రాత్రి క్లాసులుఇప్పించి సుమారు 50 లక్షల మందికి అక్షరాస్తులుగా తీర్చిదిద్దిన అపూర్వమైన ఘనత కొప్పుల రాజుది అని కొనియాడారు. పేదప్రజలకు భూమి పంచడంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ వసతులు కల్పించడంలో రాష్ట్ర చరిత్రలో తిరుగులేని ముద్రవేశారు. నేటికీ ఆయన పేరు ప్రజా కలెక్టర్ అని బిరుదు కూడా ఉంది.

రాష్ట్ర ప్రభుత్వంలో ఎనిమిది లక్షల మహిళా సంఘాలను ఏర్పాటు చేసి 30 వేల గ్రామ సమైక్య లను సుమారు 1000 మండలాల్లో సమైక్యలను ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా ఐదు సంవత్సరాల్లో 15 వేల కోట్ల రూపాయలు పేదలకు పంచిపెట్టిన ఘనత కొప్పుల రాజుదని, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో పేదలకు పావలా వడ్డీని పరిచయం చేసిందే కొప్పులు రాజు అని కొని ఆడారు. ఇలాంటి గొప్ప ప్రజా నాయకుడు నెల్లూరు జిల్లా వాసి అయిన కొప్పుల రాజు నేడు నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాడు కలెక్టర్ గాని అనేక వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించిన రాజు, రేపు పార్ల మెంటు సభ్యులుగా మీరు గెలిపిస్తే దేశంలోనే నెల్లూరును అగ్రస్థానంలో నిలబెట్టే సత్తా కొప్పుల రాజుకి ఉందని కావున ఆయన ప్రచారాన్ని మీరు దీవించాలని ఆయనను గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కొప్పుల రాజు ప్రచారం ఏ రోజుకు ఆరోజు పూర్తి వివరాలు మీడియాలో వెల్లడిస్తామని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

## జిల్లా పోలీస్ అబ్జర్వర్‌గా నియమితులైన హసీబ్ ఉర్ రెహమాన్

### పుష్ప గుచ్చాలు అందజేసిన కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ సుమిత్ సునీల్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో ప్రకాశం జిల్లాలోని పార్లమెంటరీ నియోజకవర్గం పోలీస్ అబ్జర్వర్ గా నియమితులైన హసీబ్ ఉర్ రెహమాన్ గురువారం ఒంగోలు వచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయనకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ సుమిత్ సునీల్‌లు సాదర స్వాగతం పలి కారు. పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించుకున్నారు.





## దద్దాల నారాయణ నామినేషన్‌కు భారీగా తరలి వెళ్లిన కంగణపాడు వాసులు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి నారాయణ నామినేషన్‌కు కంకణపాడు పంచాయతీ నుంచి నాగూర్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నాలుగు కార్లు సుమారు 30 మోటర్ సైకిల్ పై జగన్ జిందాబాద్ గద్వాల నారాయణ నాయకత్వం వర్ధిల్లాలి అని అంటూ నినాదాలు చేస్తూ కనిగిరికి భారీగా తరలి వెళ్లారు. సుమారు 500 మంది దాకా జనం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎంపీటీసీ మాజీ ఎంపిటి వెంకటేశ్వర్ రెడ్డి, పెద్ద బ్బాయి, మల్లెల కొండయ్య తదితరులు తరలి వెళ్లారు.

## రాళ్లపల్లిలో 15 కుటుంబాలు తెలుగుదేశంలో చేరిక



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రాళ్లపల్లికి చెందిన (వైజాగ్‌లో నివాసం ప్రస్తుతం)సివిల్ కాంట్రాక్టర్ గవదకట్ల చిన్న అక్కయ్య యాదవ్ ఆధ్వర్యంలో రాళ్లపల్లికి చెందిన 15 కుటుంబాలు యాదవ సామాజిక వర్గానికి, వైస్సార్సీపీకి చెందిన వారిని ఎన్డీయే కూటమి అభ్యర్థి డా.ఉగ్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు గోంగూడి నాగేశ్వరావ్, నియోజకవర్గ పోల్ మానేజ్మెంట్, క్లస్టర్ ఇంచార్జి దొడ్డా చిన వెంకట సుబ్బారెడ్డి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి గవదకట్ల హరికృష్ణ, రాష్ట్ర పార్టీ ఎస్సీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్ కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక బాల కోటయ్య, బూత్ ఇంచార్జి కొప్పుల గురవయ్య, గవదకట్ల మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణంలో తెలుగు తమ్ముళ్లు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల నల్లగండ్ల గ్రామంలో సీతారాముల కళ్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ముక్కు నర్సారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కుందూరు నారాయణరెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, మురహరి నరసయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, తాతపూడి బుజ్జి, బాలసాని కోటయ్య, మారం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు దేవాలయంలో పూజలు నిర్వహించారు.

## ఎన్నికల ప్రచారంలో జనార్ధన్ రెడ్డి



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని బస్టాండ్ మెయిన్ రోడ్డులో వాణిజ్య సముదాయాలు, ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించి మే 13వ తేదీన జరిగే ఎన్ని కల్లో గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేయు చున్న ముత్తుముల అశోక్ రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయు చున్న మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అశోక్ రెడ్డి సోదరుడు జగన్నాథ్ ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన ను తరిమికొట్టండి: ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై కృషి చేయాలని మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు.భట్టిప్రోలు మండలం పెదపులివర్రు పంచాయతీ పరిధిలోని పెదపాలెం,జిలుగువారిపాలెం, అక్కివారిపాలెం,గుత్తా వారి పాలెం,కోళ్ల పాలెం,పెదపులివర్రు గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత పెద్దపాలెంలోని చర్చిలో ప్రార్ధనలు చేసిన అనంతరం ప్రచారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన నాటి నుండి దేశం మొత్తం వేల్లూ నుకున్నటువంటి కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్లతో పెకలించివేసినది ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ అని ఆనందబాబు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ మత ఘర్షణలు గానీ,రాజకీయ కక్షలు గాని లేకుండా పాలన చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.అటువంటి రాష్ట్రంలో నేడు దుర్మార్గమైనటువంటి పరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని మత్తులో ఉంచి,యువత జీవితాలతో ఆడుకుంటున్నటువంటి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించి తెలియ చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా రాష్ట్రాన్ని బాగు చేసుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీతో కలిసి వస్తున్న బిజెపి,జనసేన నాయకులతో కలిసి ఉమ్మడి అభ్యర్థుల మైన,ఎమ్మెల్యే గా నేను, ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ లను గెలిపించుకొని,ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం మనందరం కంకణ బద్ధులై పనిచేయాలన్నారు. అప్పుల రాష్ట్రంలో యువతకు ప్రోత్సాహకాలు లేవని,రోడ్లన్నీ అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయని,రాష్ట్రం మొత్తం డ్రగ్స్ తో నిండి ఉన్నదని ఆయన ఎద్దేవ చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు పలు రాయితీలతో కూడిన పథకాలు వర్తిస్తాయన్నారు.రైతులకు పెట్టుబడి స్వయంగా రూ 20వేలు,కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరకు విద్యా దీవెన,వసతి దీవెన పథకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. నేటి వరకు తుఫాన్ కు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించకపోవడం విచారకరమన్నారు. ప్రచార కార్యక్రమంలో నూతక్కి దినకర్ బాబు,జంపని వీరయ్య,యాజలి సుబ్బారావు,నీలా జోజి బాబు,నక్కా శ్రీనివాస రావు(శ్రీను), మోటూరు పుణ్య శ్రీనివాసరావు,రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,మండల పార్టీ కన్వీనర్ వాకా శేషుబాబు,మాజీ మండల పార్టీ కన్వీనర్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,టిడిపి నాయకులుఇబ్రహీం బేగ్,ఇర్ఫాన్ బేగ్,ఆ దిన బసవపున్నయ్య, తాండవ,సుబ్బు,లంక మురళి,డొక్కు శ్రీనివాస రావు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ జగనన్నను సీఎంను చేసుకుందాం: మంత్రి ఆదిమూలపు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అవ్వ బాగున్నావా జగనన్న పంపించాడు అవ్వ ఎన్నికల సమయం దగ్గర పడింది. మే 13న ఎన్నికలు అవ్వ నాకు ఓటు వేయవా అవ్వ ఒక్కసారి నువ్వు ఓటు వేస్తే ఈ కొండేపి నియోజకవర్గానికి ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతానా అవ్వ అంటూ ఆప్రాయంగా అవ్వను పలకరించిన రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు తెలిపారు గురువారం జరుగుమల్లి మండలం సుడిగారి పర్యటనలో భాగంగా పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాలలో పల్లె పల్లెకి తిరిగి ప్రజల సమస్యలు జగనన్న సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించి ఒక్కసారి అవకాశం కల్పించండి. కొండేపి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీగా అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తను గెలిపిస్తే ఈ నియోజకవర్గానికి సస్యశ్యామలగా తీర్చిదిద్దుతానని భరోసా కల్పించారు. మీరంతా నా వెంట ఉండండి నేను మీ వెంట ఉంటా మీతోనే తిరుగుతాను మీతోనే తింటాను కానీ పార్టీ కోసం కష్టపడుదాం పార్టీని గెలిపించుకుందాం కొండేపి నియోజకవర్గానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయుటకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఐక్యమత్యంతో పని చేస్తే పార్టీని గెలిపించుకోవడం చాలా సులువు అంటూ గ్రామాల్లో ఉన్న ప్రతి కార్యకర్తలకు నాయకులకు మంత్రి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు, మండల సీనియర్ నాయకులు పిన్నిక శ్రీనివాసులు, జరుగుమల్లి సర్పంచ్ కే.పున్నారావు, మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య, పచ్చల సర్పంచ్ కృష్ణరామ, వైసీపీ నాయకులు బ్రహ్మయ్య, కోటేశ్వరరావు, గాలి శీను, కొత్తపాలెం సర్పంచ్ బొట్లగుంట్ల మాల్యాద్రి, మల్లికార్జున్ రెడ్డి, గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

## గాయపడిన రసూల్‌ను పరామర్శించిన మంత్రి సురేష్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన షేక్ రసూల్ గాయపడ్డాడు. గురువారం పల్లె పల్లెలో సురేష్ అన్న కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజవర్గ వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు గాయపడిన రసూల్ ఇంటికి వెళ్లి యాక్సిడెంట్ ఎలా జరిగింది. ఇప్పుడు ఎలా ఉంది అంటూ రసూల్‌ను అడిగి తెలుసుకున్నారు. త్వరలో కోరుకుంటామని ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డి అవ్వాలని అంటూ రసూల్ మంత్రికి మేము సిద్ధం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తాం పార్టీని గెలిపించుకుంటాం అంటూ రసూల్ సమాధానం ఇవ్వడంతో అభినందనీయమన్నారు. ఇలాగనే గ్రామాల్లో ప్రతి కార్యకర్త, నాయకులు జగనన్న సంక్షేమ పథకాలు ప్రజల అవగాహన కల్పించి ఓటర్లను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపు జగనన్న వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని అవగాహన గ్రామ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, మండల సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ సోము సరస్వతి, గ్రామ పెద్ద సోము సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## 40 కుటుంబాలు టీడీపీలో చేరిక



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండలం ఎల్లంపల్లి గ్రామ దూదేకుల సామాజిక వర్గానికి చెందిన 40 కుటుంబాల వారు గురువారం టిడిపిలో చేరారు. ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మన్నే రవీంద్రలు కలిసి త్రిపురాంతకం మండలం బెల్లంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో మండలంలోని తెలుగుదేశం శ్రేణులైన ఆళ్ల నాసర రెడ్డి, విశ్వనాథపురం, మాజీ సర్పంచ్ కటికి ఏడుకొండలు, బెల్లంపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బద్దిగం శ్రీనివాస్ రెడ్డి, దూదేకుల మౌలాలి ఆధ్వర్యంలో నలభై కుటుంబాల దూదేకుల సామాజిక వర్గానికి చెందినవారు టిడిపిలో చేరగా వారినీ సాదరంగా ఆహ్వానించి ఎరిక్షన్ బాబు తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అట్టుడుగు వర్గాల సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించి రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విధంగా నిరంతరం చిత్తశుద్ధితో పాలన చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు.

## మాగుంట, దామచర్లను కలిసిన ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని, ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ రావులను పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ గురువారం కలిశారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మాజీ ఏఎంసీ చైర్మన్ అయిన బత్తిన ఘనశ్యామ్, సీనియర్ నాయకులు కోలా ప్రభాకర్ నాయుడు, అఫ్రిద్, బండి రమేష్, కటకం భాను, గిన్నెల హర్ష తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ను మోసం చేసిన జగన్

దర్శి మేజర్ న్యూస్. రాష్ట్రం లో కరువు కాటకాలు తో అన్నదాతలు అల్లాడు తున్నారని, కనీసం క్రాప్ ఇన్సూరెన్స్ సంబంధించి కేంద్రానికి చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించక పోవడం తో రైతులు కు క్రాప్ ఇన్సూరెన్స్ వర్తించలేదని దర్శి ఎన్. డి. ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు. ముండ్లమూరు మండలం లోని పోలవరం గ్రామానికి చెందిన కొర్రపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 10 కుటుంబాలు వై. సీపీ ని వీడి డాక్టర్ లలిత్ సాగర్ ఆధ్వర్యంలో టిడిపి లో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ లలిత్ సాగర్ మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రాజెక్ట్ లను జగన్ నాశనం చేసాడని అన్నారు. 70శాతం పూర్తి అయిన పోలవరం ప్రాజెక్ట్ ను రివర్స్ టెండరింగ్ పేరు తో నాశనం చేసాడని అన్నాడు. పశ్చిమ ప్రకాశం జీవ నాడి వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే ప్రారంభించిన తుగ్లక్ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ లో రెండు గేట్లు విరిగి నీరు మొత్తం సముద్రం పాలు అయ్యిన నేటి వరకు గేట్లు కు మారమ్మతులు చేసిన పాపన పోలేదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. గ్రామాలలో ని రైతు భరోసా కేంద్రాలు ఉత్సవ విగ్రహాలు గా నిలిచి పోయాయాని అన్నారు.

## కొప్పువారివీధిలో నాగార్జున రెడ్డి ఎన్నికల ప్రచారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా 25, 4. 2024 న ఉదయం ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి గిద్దలూరు పట్టణంలోని 5వ వార్డ్ కొప్పువారి వీధిలో గడప గడపకు, అలాగే దుకాణాల వద్ద ప్రచారం చేసి అందరినీ పలకరిస్తూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ అమూల్యమైన ఓటు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపిస్తే భవిష్యత్తులో తాను అమలు చేయబోయే హామీల గురించి ప్రజలకు స్పష్టంగా వివరించాను. ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరుకుంటున్నాను. ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నవారు ముద్దర్ల శ్రీనివాసులు, సుబ్బారావు శ్రీకాంత్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## ముత్తుముల సమక్షంలో టిడిపిలో చేరిన బసినేపల్లి సర్పంచ్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో బేస్తవారిపేట మండలం, బసినేపల్లె గ్రామ సర్పంచ్ వినుకొండ బుజ్జిబాబు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బసినేపల్లె పంచాయతీలో అశోక్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన తెల్లగొల్ల వెంకటేశ్వర్లు, పుల్లయ్య, జొన్న జేమ్స్, పగ్గాల రాము తదితరులు పాల్గొన్నారు.



## గిద్దలూరు అసెంబ్లీ ఎన్‌డిఎ కూటమి సమన్వయ కమిటీ సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ టీడీపీ పార్టీ ఆఫీస్‌లో అసెంబ్లీ ఎన్డీఏ కూటమి బీజేపీ, టీడీపీ, జెఎస్‌పి సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షులు పివి శివారెడ్డి, నియోజకవర్గ జనసేన ఇంఛార్జి బెల్లంకొండ సాయి బాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పార్టీ నాయకులను అశోక్ రెడ్డి, గెలుపు కోసం కృషి చేయాలని అఖండ విజయం కోసం ప్రతీ ఒక్కరూ ప్రచారంలో పాల్గొనాలని సూచించారు.



## వైసీపీ అభ్యర్థి దద్దాల నామినేషన్‌కు తరలిన శ్రేణులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి అభ్యర్థి డాక్టర్ దద్దాలనారాయణ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి గురువారం మండలంలోని అన్నిగ్రామాల నుండి ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి తరలివచ్చిన వైసిపి శ్రేణులు స్థానిక



మండలపార్టీ కార్యాలయం నుండి వందలాది వాహనాల్లో వైసీపీ జెండాలు కండువాలు చేతబట్టి పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం కనిగిరి బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి సంక్షేమపాలనకు ప్రజలు స్వాగతిస్తున్నారని అందుకు నిదర్శనం వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి మండలం నుండి తరలివచ్చిన ప్రజానీకం అని తెలిపారు. అనంతరం వాహనాల ర్యాలీతో కనిగిరి బయలుదేరి దద్దాల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# కందుల నామినేషన్‌కు భారీగా తరలివెళ్ళిన టిడిపి శ్రేణులు





పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి నామినేషన్‌కు గురువారం టిడిపి శ్రేణులు భారీ వాహనాల్లో, వందలాది మంది కార్యకర్తలతో కలిసి మార్కాపురంకు వెళ్ళారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో పాటు, కందుల భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని చెప్పారు.కందుల నామినేషన్‌కు తరలివెళ్ళిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు,స్వర్ణ గీత,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,జిల్లా కార్యద ర్శులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,పొల్లా నరసింహారావుయాదవ్,మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష,జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,మండల ప్రధానకార్యదర్శి కాటూరి శ్రీను,మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్,మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు(ఎంపి), టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష,మాజీ ఎంపిటిసిలు సయ్యద్ ఇమాంసాహెబ్,గాలిముట్టి నరసింహారావు,మల్లవరం బిసి నాయకులు వెంకట్రావ్,ఓబయ్య,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,సర్పంచ్ సన్నెబోయిన సుబ్బారావుయాదవ్,వరికుంట్ల కాంతమ్మ,మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం,యువనాయకులు షేక్ కాలేషా,మహ్మద్,ఖల్ నాయక్,షేక్ మౌలాలీ,తానికొండ వెంకట్రావ్,కల్లూరి చిన్న సోమయ్య,తలమల్ల వెంకట్రావ్,మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలానీబాష,ముని శ్రీను,మేస్త్రి,సోమిశెట్టి శ్రీదేవి,దివ్వెల మురళి,సామి రాజ,షేక్ షాహిద్,పులి వెంకటేశ్వరరెడ్డి,కట్టా బ్రహ్మారెడ్డి,షేక్ బుజ్జిగ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి బాబురావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం రాత్రి పామూరు పట్టణంలోని శ్రీసత్యనారాయణస్వామి దేవస్థానం కళ్యాణ మండపం నందు మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి చెందిన మండల ఏపీటీఎఫ్ అధ్యక్షుడు తోట శ్రీనివాసులు కుమార్తె హిమాజ పామూరు పట్టణానికి చెందిన కొండా వెంకటరాజేష్ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు వెంట పలువురు నాయకులు అభిమానులు ఉన్నారు.

## మళ్లీ జగనన్నను సీఎం చేసుకుందాం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పేదల ఆకాంక్షల ఆకాంక్షకు అనుగుణంగా గొప్ప పాలన అందించే జగనే కావాలి జగనన్న ప్రభుత్వానికే ప్రజల మద్దతు. సమాజానికి మంచి చేసే వారిని ఆశీర్వదించి అభివృద్ధికి సహకరించండి. గిద్దలూరు వైఎస్సార్సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే కుందూరు గిద్దలూరు పట్టణంలో ప్రచార కార్యక్రమంలో గిద్దలూరు వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి. ఎటువంటి లంచాలు, వివక్షకు తావులేకుండా విప్లవాత్మక మార్పులు, సంస్కరణతో పేదల ఆకాంక్షకు అనుగుణంగా గొప్ప పాలన అందిస్తున్న వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రజలు కోరుకుంటున్నట్లు గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సిపి అభ్యర్థి, ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కరణం వెంకటేష్‌కు పెరుగుతున్న మద్దతు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబుకు రోజు రోజుకు ఆధరణ పెరుగుతూనే ఉంది. స్థానిక రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో జేఏసీ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ ఆట్ల సుబ్బారెడ్డి గురువారం కరణం వెంకటేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆట్ల సుబ్బారెడ్డి కరణం వెంకటేష్‌బాబుకు పుష్ప



గుచ్ఛం అందజేసి, మీకు పూర్తి మద్దతు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాట్రా శేఖర్‌రెడ్డి, కోడూరు ప్రసాద్‌రెడ్డి, అప్పల శ్రీనివాస్‌రెడ్డి, అక్కల శ్రీనివాసరెడ్డి, అక్కల రాజశేఖర్‌రెడ్డి, ఆసాది శ్రీనివాస్‌రెడ్డి తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కరణం అభిమానులున్నారు.

## వైకాపాకు మద్ధతు తెలిపిన పలు కుటుంబాలు

### - సర్పంచ్ బొట్లా చిరంజీవి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయమడుగుల పంచాయతీ బాలుపల్లి గ్రామానికి చెందిన పలువురు మంగళవారం టీడీపీ అభ్యర్థి ఉగ్ర సమక్షంలో టిడిపిలో చేరినవారిలో కొందరు తెలియక పొరపాటున టిడిపి కండువాలు వేసుకున్నట్లు తాము వైకాపాకు పూర్తిమద్ధతు ఇస్తున్నట్లు దద్దాల నారాయణ యాదవ్ గెలుపుకోసం కష్టపడతామని తెలిపినట్లు బోయమడుగుల సర్పంచ్ బొట్లాచిరంజీవి తెలిపారు. బుధవారం బాలుపల్లి గ్రామానికి వెళ్లి గ్రామస్థుల సమక్షంలో టిడిపిలో చేరినవారితో మాట్లాడగా కొందరు వైసిపి కండువాలు వేసుకుని తిరిగి వైసీపీలోనే ఉంటామని వైసిపి అభ్యర్థులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపి జైజగన్ జై దద్దాల అని నినాదాలు చేసినట్లు సర్పంచ్ చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గంగమ్మ తిరునాళ్ళకు పోటెత్తిన భక్తులు

### - భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన దేవదాయ శాఖ

### - బందోబస్తు నిర్వహించిన ఎస్సై వైవి రమణయ్య



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గుంటిగంగలో కొలువై ఉన్న గంగాభవానీ అమ్మవారు తిరునాళ్ల గురువారం ప్రారంభమైనది. జిల్లా ప్రజల ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్న అమ్మవారిని దర్శించుకు నేందుకు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవదాయ శాఖ అధికారి. పి కార్తీక్ అధికారులు ఏర్పాటు చేశారు. చైత్రబహుళ విదియ రోజున గంగా భవానీ అమ్మ వారికి తిరునాళ్ల నిర్వహించటం ఆనవాయితీ. సోమవరప్పాడు, తూర్పుగంగవరం, రామభద్రాపురం గ్రామాల్లో ఉత్సవాలు బుధవారం రాత్రి సోమవరప్పాడు గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించిన అనంతరం



గురువారం ఉదయం 6 గంటలకు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గతంలో గంగమ్మకు మొక్కుబడిగా రాజకీయ పార్టీలు పోటాపోటీగా అధికసంఖ్యలో విద్యుత్తు ప్రభలు ఏర్పాటు చేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది ఎన్నికల కోడ్ ఉన్నందున పార్టీపరంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసే అవకాశంలేదు. తిరునాళ్ల ప్రశాంతంగా జరిగేందుకు పోలీసుబందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ వైవీ రమణయ్య తెలిపారు. తిరునాళ్లకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఆయా సత్రాల్లో ఉచిత అన్న దానం ఏర్పాటు చేశారు. తేజ వద్ధాశ్రమం వారు మజ్జిగ పంపిణి చేశారు. దోసకాయలపాడు గ్రామానికి చెందిన భక్తులు పులిహోర, ప్రసాదం పంపిణి చేశారు.

## జనాదరణతో ఎంఎం కొండయ్య నామినేషన్

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య జనాధరణతో తన నామినేషన్ పత్రాన్ని చివరి రోజు అయిన గురువారం అందజేశారు. స్థానిక హస్తినాపురంలోని వినాయకుని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా సాల్మన్ సెంటర్, ముంతావారిసెంటర్ మీదుగా గడియార స్థంభం కూడలి వద్ద చేరుకున్నారు. యువ హీరో నిఖిల్ ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలు తండోప తండాలుగా వేలాదిగా పాల్గొనడంతో వీధులన్నీ జన మయం మారాయి. పట్టణమంతా పసుపు రంగు పులుముకుంది. అనంతరం ప్రధాన నాయకులతో ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్య నారాయణరెడ్డికి ఎంఎం కొండయ్య తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా నాకు మద్దతు తెలుపుతూ జన ప్రభంజనం సృష్టించారని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేను ప్రజల ధన, మాన ప్రాణాలతో ఆడుకోనని, రేషన్ బియ్యం అమ్ముకోనని, ఇసుక దందా చేయనని, కబ్జాలు చేయనని, ప్రజల సహకారంతో నియోజవర్గ అభివృద్ధికి తన వంతు పూర్తి కృషి చేస్తానని హామి ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సజ్జా హేమలత, చెంచు గరటయ్య, గౌరీ అమన్నాధ్ తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## నామినేషన్‌కి ప్రత్యేక ఆకర్షణ హీరో నిఖిల్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య నామినేషన్ ప్రక్రియకు యువ హీరో నిఖిల్ ప్రత్యేక ఆకర్షణగా పాల్గొన్నారు. స్థానిక దేవాంగపురి పంచాయితీ పరిధి లోని హస్థినాపురం గ్రామంలోని వినాయకుడి గుడిలో ఎంఎం కొండయ్య గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ర్యాలీని నిర్వహించగా ప్రత్యేక ఆకర్షణగా యువ హీరో నిఖిల్ నిలిచారు. నామినేషన్ కార్యక్రమానికి చీరాల విచ్చేసిన యువ హీరో నిఖిల్‌కి ప్రజలు ఎంఎం కొండయ్యతో పాటు యువ హీరో నిఖిల్‌కి యువనేత గౌరీ అమర్నాధ్‌కు బ్రహ్మారధం పట్టారు. నియోజకవర్గ ప్రజలు చూపుతున్న ఆధరణకు యువ హీరో నిఖిల్ చీరాల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపుతూ ఎంఎం కొండయ్యను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





## ఆమంచికి సీనియర్ నాయకుల మద్దతు

చీరాల, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌కి సీనియర్ నాయకులు గురువారం మద్దతు తెలిపారు. మాజి వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ డేటా జోసఫ్ మరియు వైసీపీ అధికార ప్రతినిధి దేవరపల్లి బాబురావు తదితరులు ఆమంచిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన సీనియర్ నాయకులకు ఆమంచి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఆమంచికి మద్దతు తెలిపిన వారిలో డేటా రాజు, డేటా రవికుమార్, బురదగుంట సాల్మన్ తదితర సీనియర్ నాయకులు ఉన్నారు.



## దోమకాటు పట్ల అప్రమత్తంగా ఉండాలి

చీరాల, మేజర్ న్యూస్: మనల్ని మనం దోమ కాటు నుంచి కాపాడుకోవాలని ఏరియా హాస్పటల్ సూపరిటెండెంట్ డాక్టర్ సుభాషిణి సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఏరియా హాస్పటల్‌లో దోమ కాటు నివారణ పై ప్రజలకు అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుభాషిణి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, బోధకాలు, చికెన్ గున్యా, మెదడువాపు వంటి జబ్బులు వస్తాయని, వాటి నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా పట్టణ అధికారి చింతా శేషుబాబు, సూపర్‌వైజర్ వసంతవల్లి, బేబిమ్మ, అనిల్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు ప్రాధాన్యత

బల్లికురవ, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలను సమగ్రంగా అందిస్తుందని గొట్టిపాటి కమల కిషోర్ బాబి అన్నారు. మండలంలోని రామాంజనేయ పురం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా గొట్టిపాటి కమల కిషోర్ బాబి గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ స్థానిక ప్రజలను సమస్యలను తెలుసుకుంటూ ఓట్లను అభ్యర్థించారు. జగన్ రెడ్డి పాలనంతా ఏది కొల్లగొడితే ఎంత డబ్బు వస్తుంది ,ఏ కాంట్రాక్టు ఎవరికి కట్టబెడితే ఆదాయం సమకూరుతుంది అనే ధ్యాస తప్ప మరొకటి లేదని ప్రతి స్కీం వెనుక స్కామ్ అనేది గడిచిన ఐదేళ్ల కాలం నుండి సర్వ సాధారణమైందని,ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలన సాగించడం జరుగుతుందని జగన్ రెడ్డి పాలన అంతా మోసాలు అఘాయిత్యాలు అరెస్టులు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఒక చేత్తో పది రూపాయలు ఇస్తూ మరో చేత్తో వంద రూపాయలు ప్రజల నుండి లాగుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.



## ఉగ్ర నామినేషన్ విజయవంతంపై కృతజ్ఞతలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం కనిగిరిలో జరిగిన తెలుగుదేశం మిత్రపక్షాల ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మండలం నుండి తరలివచ్చిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కుటుంబ సభ్యులకు నాయకులకు ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు అన్నారు. గురువారం మండల టీడీపీ కార్యాలయంలో పలువురు నాయకులు మాట్లాడుతూ కనిగిరి చరిత్రలో రికార్డు స్థాయిలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలువుతున్నట్లు రానున్న ఎన్నికల్లో ఇదేవిధంగా ప్రజలు ఆశీర్వదించి ఉగ్రనరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఎంపీగా సైకిల్ గుర్తుమీద ఓటువేసి గెలిపించాలని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, జనసేన అధ్యక్షుడు జానపాటి రాజా, నాయకులు బొబ్బూరి రమేష్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటాద్రి, సంగిశెట్టి రమేష్, కె.బాలతిరుమలయ్య, కె.వెంకటకొండయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## చంద్రన్నతోనే యువతకు ఉద్యోగ, ఉపాధి

**- శంకరాపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టిడిపిలో చేరిక**

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశలు రావాలన్న టిడిపితోనే సాధ్యం అని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు. ముండ్లమూరు మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైకాపాను వీడి మందలపు అశోక్ ఆధ్వర్యంలో డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లలిత్ సాగర్ మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా హయాంలో జగన్ వ్యవస్థలాన్నిటిని నాశనం చేశారని అన్నారు. బటన్ నొక్కడం తప్ప ప్రజలు అకౌంట్ లో డబ్బులు పడిన దాఖలాలు లేవన్నారు. ప్రజలను మరో మారు మోసం చేసేందుకు జగన్ సిద్ధంగా ఉన్నారని అయితే ఆయన మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. జగన్ ప్రజలకు చేసిన మేలు ఏమి లేదన్నారు. ప్రజలపై విపరీతంగా పన్నులు వేస్తూ మరో తుగ్లక్‌గా తయారు అయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## నేడు తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారం భాగంగా ఈనెల 26, 27, 28 తేదీలలో జరుగుమల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం జోరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు గురువారం ప్రకటన తెలిపారు. 26వ తేదీన ఉదయం నందనవనం కే.బిట్రగుంట, దావగూడూరు, చింతలపాలెం, పంగులూరి వారిపాలెం, జరుగుమల్లి, వావిలేటిపాడు గ్రామాలలో ఈ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంకు కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాక కార్యదర్శి దామచర్ల సత్య ముఖ్య అతిథిగా పాల్గొంటారని కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రచార కార్యక్రమం విజయవంతం చేపట్టాలని కన్వీనర్ పేర్కొన్నారు.



## రాష్ట్రం, కేంద్రంలో ఎన్‌డిఏ కూటమిదే విజయం

**- 15 కుటుంబాలు టిడిపిలో చేరిక**

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రం, కేంద్రంలో ఎన్.డి.ఎ కూటమిదే విజయం అని, రాష్ట్రంలో టిడిపి, బి.జె.పి, జనసేన ఆధ్వర్యంలో కూటమి 160 సీట్లో విజయం ఖాయం అని ఎన్.డి.ఎ కూటమి విజయం సాధిస్తుందని దర్శి టిడిపి ఎమెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు. మండలంలోని పోతవరం పంచాయతీ పరిధిలోని తిమ్మాయపాలెం (మోటుపల్లి) గ్రామానికి చెందిన ఓసీ, బిసి, ఎస్టీ 15 కుటుంబాల పాలుగుల్ల రమణా రెడ్డి, బసిరెడ్డి రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్, లలిత్ సాగర్ సమక్షంలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ గ్రామానికి చెందిన ముక్కు వెంకటేశ్వర్లు, బోయల్ల వెంకటేశ్వర్లు, తెల్లమేకల శ్రీను, చాగంటి నరసింహులు, మణి, రాజశేఖర్, మేతికల తిరుపాల్, గుజ్జుల ప్రసాద్, గుజ్జుల సురేష్ బాబు, ముడావత్ బాబు నాయక్, కోటి నాయక్, ఆకుమళ్ళ వెంకటేశ్వర్లు, వాకా ఆదినారాయణ, వలేబు తాతరాజు తదితరులు వై.సి.పి వీడి టిడిపిలో చేరారు.



## 18 మంది అభ్యర్థులు 35 నామినేషన్లు...

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సంతనూతలపాడు ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్లు ప్రక్రియ 18వ తేది ప్రారంభమై 25వ తేది గురువారంతో ముగిశాయి. ఇప్పటి వరకు 18 మంది అభ్యర్థులు 35 నామినేషన్లు వేయటం జరిగిందని జాయింట్ కలెక్టరు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. వివరాలు....1. కైలా వెంకట్రావు-బిఎస్పీ పార్టీ 2 సెట్లు నామినేషన్లు, 2. బి.ఎన్.విజయకుమార్-టి.డి.పి. 3 సెట్లు నామినేషన్లు, 3. పాలపర్తి విజేష్ రాజ్-కాంగ్రెస్ పార్టీ 4 సెట్లు నామినేషన్లు, 4. మేరుగ నాగార్జున-వైఎస్సార్ సీపీ. 4 సెట్లు నామినేషన్లు, 5. వి.రవీంద్రబాబు-ఇండిపెండెంట్ 1 సెట్టు నామినేషన్, 6. మందా శరత్ బాబు-ఇండిపెండెంట్ 2 సెట్లు నామినేషన్లు, 7. చావాబత్తిన రాంబాబు-రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా(అంబేద్కరిష్టు) 4 సెట్లు నామినేషన్లు, 8. తాళ్లూరి నాగరాజు-పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా 1 సెట్టు నామినేషను, 9. కోటి రవికుమార్-ఇండిపెండింట్ 1 సెట్టు నామినేషన్, 10. గట్టుపల్లి గోపాలరావు-ఇండిపెండెంట్ 1 సెట్టు నామినేషన్, 11. అనిల్ బొమ్మాజీ-టిడిపి 2 సెట్లు నామినేషన్లు, 12. ఇస్తర్ల శంకరయ్య-లిబరేషన్ కాంగ్రెస్‌పార్టీ 4 సెట్లు నామినేషన్లు, 13. పాలపర్తి మనీషా-కాంగ్రెస్ 1 సెట్టు నామినేషను, 14. మేరుగ శ్రీరామ్ చందన్ నాగ్-వైఎస్సార్ సీపి 1 సెట్టు నామినేషన్, 15. కత్తి రత్నకుమారి-ఇండిపెండెంట్ 1 సెట్టు నామినేషన్, 16. గట్టుపల్లి గోపాల్‌రావు-ఇండిపెండెంట్ 1 సెట్టు నామినేషన్, 17. కె.డేవిడ్-జైభీమ్‌రావు భారత్ పార్టీ 1 సెట్టు నామినేషన్, 18. పి.విజయ్‌బాబు-జాతీయ జనసేన పార్టీ 1 సెట్టు నామినేషను దాఖలు చేసినట్లు జాయింట్ కలెక్టరు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.గోపాలక్రిష్ణ తెలిపారు.

## రిప్రజెంటేషన్లు, పిర్యాదులు, సందేహాలు జనరల్ అబ్జర్వర్‌కు తెలియజేయండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః రేపల్లె, పర్చూరు, అద్దంకి మరియు సంతనూతలపాడు (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్‌గా ఐ.ఏ.ఎస్.అదికారి షేక్ ఖజాన్సింగ్ వచ్చారని, జనరల్ అబ్జర్వర్ ఐ.ఏ.ఎస్.అధికారి ఖజాన్సింగ్ 23వ తేది ఐ.టి.సి.గెస్టు హౌస్, చీరాలలో బసచేస్తున్నారని, కావున రేపల్లె, పర్చూరు, అదంకి, సంతనూతలపాడు నియోజకవర్గాల నుండి పోటీ చేయుచున్న అభ్యర్థులు లేదా వారి తరుపున ఏజెంట్లు గాని, సాధారణ ప్రజలు గానీ వారి రిప్రజేంటేషన్లు, పిర్యాదులు గానీ, సందేహాలు గాని ఉన్నట్లయితే సెల్ నంబరు 8985382855 తెలియజేయవచ్చునని, జనరల్ అబ్జర్వర్ ఖజాన్సింగ్ ప్రతి రోజు ఉదయం 10 గంటల లోపు చీరాల, ఐ.టి.సి.గెస్టు హౌస్‌లో అందుబాటులో ఉంటారని ఎంపిడిఓ రాఘవేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.



# కనిగిరిలో భారీ మెజార్టీతో గెలుస్తాం :దద్దాల

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో వైసీపీ అత్యధిక మెజారిటీతో గెలుస్తుందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం నామినేషన్ అనంతరం విలేఖర్లతో మాట్లాడారు. సీఎం జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి అక్కా చెల్లి, అవ్వా తాతలకు చేరాయని అన్నారు. సంక్షేమ పథకాలు గురించి ప్రజల్లోకి బలంగా పంపడం వల్ల ఆదరించి తన నామినేషన్ విజయవంతం చేశారని చెప్పారు. జగనన్నను మరలా సీఎంను చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తన నామినేషన్ కార్యక్రమానికి వేల సంఖ్యలో స్వచ్ఛందంగా కనిగిరి నలుమూలల నుండి వచ్చిన వైఎస్సార్ సిపి కుటుంబ సభ్యులు ,జగనన్న అభిమానులు, నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.




**కనిగిరిలో వైసీపీ విజయం సాధిస్తుంది - కదిరి.........**

కనిగిరి నియోజకవర్గం వైసీపికి కంచుకోటని దద్దాల నూరుశాతం విజయం సాధిస్తారని మాజీ ఎమ్మెల్యే వైసీపి నాయకులు కదిరి బాబురావు అన్నారు. దద్దాల నామినేషన్‌కు అన్ని కులాలు వారు అధిక సంఖ్యలో వచ్చారని తెలిపారు. అతి సామాన్యమైన వ్యక్తి దద్దాల నారాయణ యాదవ్‌కు సీఎం జగన్మోహన్ రెడ్డి కనిగిరి సీటు ఇచ్చారని ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బి.వెంకాయమ్మ, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరితా, ఎంపీపీ గాయం సావిత్రి, గంగసాని లక్ష్మి, జడ్పిటీసి గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి తదితరులు ఉన్నారు.

## అద్దంకిలో 21 మంది 36 నామినేషన్ పత్రాలు దాఖలు

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి నియోజకవర్గ అసెంబ్లీ బరిలో 21 మంది అభ్యర్థులు 36 సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి సునీల్ కు అందజేశారు. తెలుగుదేశం పార్టీ తరపున గొట్టిపాటి రవికుమార్ నాలుగు సీట్లు, వైకాపా తరపున పానెం చిన్న హనిమిరెడ్డి నాలుగు సెట్లు, బిఎస్పి తరపున మందా జోసెఫ్ మూడు, తెదేపా తరపున డమ్మీగా గొట్టిపాటి ఝాన్సీ రెండు సెట్లు, వైకాపా తరపన డమ్మీగా,పానెం ఆదిలక్ష్మి రెండు సెట్లు, కాంగ్రెస్ పార్టీ తరపున అడుసుమల్లి కిషోర్ బాబు రెండు సెట్లు, డమ్మీ అభ్యర్థిగా పార్వతి ఒక సెట్టు, భారత చైతన్య యువజన పార్టీ తరపున మీసాల సామ్రాజ్యం రెండు సెట్లు, జై భీమ్ రావు భారత్ పార్టీ తరపున పులిపాటి హేబెలు రెండు సెట్లు వంతున దాఖలు చేశారు. జాతీయ సమ సమాజ పార్టీ తరపున బాచిన రాంబాబు, జాతీయ జనసేన పార్టీ తరపున గొట్టిపాటి ప్రేమ్ కుమార్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున గుమ్మా సదాశివరావు, నవోదయం పార్టీ తరపున గుంటుపల్లి గోపి, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున కందుల యాకోబు, రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ తరపున సురభి ప్రభుదాసు, స్వతంత్ర అభ్యర్థులుగా అట్లా చిన్న వెంకటరెడ్డి, గోగులమూడు శీర సాగర్, గోల్లపాటి వెంకటాచారి రెండు సెట్లు, మందా శ్రీనివాసరావు, పాలపర్తి శ్రీనివాసులు, పూపాటా ఏసోబు ఒక్కొక్క సెట్ వంతున నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## నేడు గొట్టిపాటి ఎన్నికల ప్రచారం

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం టిడిపి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం చెరువుకొమ్ముపాలెం, పాతకమూరు, తూర్పు వీరయపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి పాల్గొంటారు. సాయంత్రం పాపిరెడ్డి పాలెం, బోట్లపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొంటారని తెలిపారు. టిడిపి, బి.జె.పి, జనసేన కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని కోరారు.

## చెక్ బౌన్స్ కేసులో లక్షా 50 వేలు పరిహారం, ఒక సంవత్సరం జైలు శిక్ష

కనిగిరి, మేజర్‌న్యూస్: పామూరుకు చెందిన సయ్యద్ ఖాజా రహమతుల్లా అనే వ్యక్తి బొమ్మిరెడ్డిపల్లికి చెందిన తూము జనార్దన్ రెడ్డి వద్ద నుంచి ఒక లక్షా 30 వేలు అప్పు తీసుకొని దాని తాలూకు ఒక లక్షా 50 వేలు ఒక చెక్కును ఇవ్వడం జరిగింది. జనార్దన్ రెడ్డి చెక్కును బ్యాంకులో వేయగా అది బౌన్స్ అయ్యింది. చెక్కు బౌన్స్ కేసుకు సంభందించి ఆరు సంవత్సరాలు విచారణ జరిగి గురువారం కనిగిరి కోర్టు జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కె.భరత్ చంద్ర నిందితుడు ఖాజా రహంతుల్లాకు ఒక సంవత్సరం జైలు శిక్ష ఒక లక్ష 50 వేలు పరిహారం విధిస్తూ తీర్పునిచ్చారు.

## సర్పంచ్ మద్దిశెట్టి నేతృత్వంలో తరలిన వైసీపీ శ్రేణులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం కనిగిరిలో వైసిపి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని వెంగనగుంట గ్రామపంచాయతీ నుండి సర్పంచ్ మద్దిశెట్టి శైలజ నరసింహ, ఎంపిటిసి యస్.తిరపతయ్య అధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో వైసిపి కండువాలు వేసుకుని జెండాలు చేత బట్టుకుని మోటారుబైక్ ర్యాలీ నిర్వహించి జైజగన్ దద్దాల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలుచేసి అనంతరం పలువాహనాల్లో కనిగిరి బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైపీపీ ఎన్నికల ప్రచారంలో గోరంట్ల సుధారాణి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేటలో ఎన్నికల ప్రచారం చీరాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయవసిందిగా గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచార కార్యక్రమంను గోరంట్ల సుధరాణి, లల్లెమ్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ షేక్ కబీర్, రామకృష్ణ శర్మ, పి.వెంకటేశ్వర రెడ్డి, ఎ.అబ్దుల్, రాజు, జుబిల్, తోట శంకర్ చింతలపూడి తులసి రామ్, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, వాసిమల్ల బ్రదర్స్, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మాగుంటను కలిసిన వెంకటరావు

పొదిలి, మేజర్ న్యూస్: మార్కాపురం నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా కందుల నారాయణ రెడ్డి నామినేషన్ సందర్భంగా గురువారం మార్కాపురంలో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి నీ మర్యాదపురం కలిసిన ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా తన తండ్రి మాగుంట శ్రీనివాసరెడ్డిని , మార్కాపురం అభ్యర్థిగా కందుల నారాయణ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపిస్తాం అని మల్లవరం గ్రామపంచాయతీ బీసీ సెల్ నాయకులు మల్లవరం వెంకట్రావు అన్నారు.

# జగనన్నను మళ్ళీ సీఎంను చేసుకుందాం





బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని బేస్తవారిపేట టౌన్, పాపాయి పల్లె, ఆర్కే నగర్ జంక్షన్, అంబేద్కర్ కాలనీ, సోమవారి పేట, ఇంటింటి ప్రచారంలో కుందురు నాగార్జున రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి, కేపి.కృష్ణమోహన్ రెడ్డి సతీమణి కోమలత రెడ్డి, సోదరీ మణులు పద్మ, అరుణ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బేస్తవారిపేట మండలంలోని బేస్తవారిపేట టౌన్‌లో రెండవ రోజు ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరిగి గత ఐదు సంవత్సరాలుగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన స్థానికంగా అందుబాటులో ఉంటున్నారని,ప్రజా సమస్యలను పరిష్కరించటమే కుందూరు నాగార్జున రెడ్డి ధ్యేయమన్నారు. జగనన్న మళ్ళీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు వస్తాయి, టీడీపీ అబద్ధపు మేనిఫెస్టోను ప్రజలు నమ్మే స్థితిలో ప్రజలు లేరున్నారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలంతా మే 13న జరిగే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి పోటీ చేయుచున్న కుందూరు నాగార్జున రెడ్డికి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసురా రెడ్డి, జడ్పిటిసి బల్లమూడి వెంకటరాజయ్య, మండల కన్వీనర్ కొండ రఘునాథరెడ్డి, జేసిఎస్ కన్వీనర్ టీవీఎస్ శర్మ, పట్టణ అధ్యక్షులు వంతల లక్షణ గుప్త, ఈశ్వర రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం కల్పించండి
### - మంత్రి సురేష్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్ మే 13 తేదీన జరిగే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో నేపథ్యంలో గురువారం మండల పరిధిలోని వద్దినేని వారి పాలెం కొత్తపాలెం పీరాపురం పచ్చవ కామేపల్లి సత్తుకుపాడు రెడ్డిపాలెం గ్రామాలలో సుడిగాలి పర్యటన నిర్వహించారు గ్రామాల్లో ఉన్న ప్రతి పల్లెకు వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు అవగాహన కల్పించారు మళ్లీ తనకు కొండెపి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కావున ప్రజలు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలియపరిచారు జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలవాలంటే గ్రామాల గ్రామ వాలంట వ్యవస్థ ఏర్పాటు చేయాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అవ్వాలని అందుకు ప్రతి గ్రామాలలో ఉన్న ప్రజలు సహకరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మండల సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు పాల్గొన్నారు



## స్వాట్ టీంతో విన్యాసాలు చేయించిన సీఐ సోమయ్య

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రాచర్ల గేట్ సమీపంలో గిద్దలూరులో ఎలక్షన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రజలను కాపాడడానికి స్వాట్ టీంతో రాచర్ల గేటు సర్కిల్ నందు స్వాట్ టీంతో గిద్దలూరు సిఐ సోమయ్య వారి బృందంతో విన్యాసాలు చేయించారు.



## దద్దాల నామినేషన్ విజయవంతంపై ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం కనిగిరిలో జరిగిన వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామానికి చెందిన నియోజకవర్గ వైసిపి నాయకులు ముత్యాల నారాయణరెడ్డి(సర్పంచ్), కోవిలంపాడు గ్రామానికి చెందిన వైసీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కనిగిరి చరిత్రలో నిలిచేలా వైసీపీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైయస్ఆర్ కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలువుతున్నట్లు రానున్న ఎన్నికల్లో ఇదేవిధంగా ప్రజలు ఆశీర్వదించి దద్దాల నారాయణను, ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఎంపీగా ఫ్యాన్ గుర్తుమీద ఓటువేసి గెలిపించాలని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నట్లు ముత్యాల నారాయణరెడ్డి, షేక్ బుజ్జి అన్నారు.

## పలువురిని పరామర్శించిన హనిమిరెడ్డి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొమ్మినేని వారి పాలెం గ్రామంలో గురువారం అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి విస్తృతంగా పర్యటించి పలువురిని పరామర్శించారు. ముందుగా ఇటివల రోడ్డు ప్రమాదంలో గాయపడిన, కొమ్మినేని వారిపాలెం గ్రామానికి చెందిన బొబ్బల వేణుని పరామర్శించారు. అనంతరం ఎండ్ల బుల్లయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే షేక్ హుస్సేన్ పార్థివ దేహానికి చిన్న హనిమిరెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. వీరి వెంట మండల స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు తదితరులు ఉన్నారు.



## జనరల్ అబ్జర్వర్‌గా డా॥అరవింద్ కుమార్ చౌరాసియా

### – పుష్పగుచ్ఛం అందజేసిన కలెక్టర్ దినేష్ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికలకు సంబంధించి జనరల్ అబ్జర్వరుగా నియమితులైన డాక్టర్ అరవింద్ కుమార్ చౌరాసియా గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్‌ను కలెక్టరేట్లోని చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఒంగోలు, కొండపి, దర్శి, మార్కాపురం అసెంబ్లీ నియోజక వర్గాలకు ఆయన జనరల్ అబ్జర్వరుగా వ్యవహరిస్తారు. ఈయన ఉత్తర ప్రదేశ్ కేడరుకు చెందిన 2012 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఒంగోలులోని ఎన్.ఎస్.పీ. గెస్ట్ హౌస్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలు ఏమైనా ఉంటే తనను సంప్రదించవచ్చని, 9281034505 అనే నంబరుకు ఫోన్ కూడా చేయవచ్చని తెలిపారు.

## 20వ డివిజన్‌లో పర్యటించిన శచిదేవి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 20వ డివిజన్లో సంక్షేమ పథకాలు రూ 13.05 కోట్లు, రూ 6.00 కోట్లతో అభివృద్ధి చేశామని మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి సతీమణి బాలినేని శచీ దేవి తెలిపారు. గురువారం మహిళలతో మమేకం శ్రీ శక్తితో శచిదేవి కార్యక్రమంలో భాగంగా 20 డివిజన్లో బాలినేని శచీ దేవి పర్యటించారు. ఆమెకు ప్రజలు సాదర స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ పసుపులేటి విజయలక్ష్మి, పసుపులేటి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు మోడుబోయిన సురేష్, ధూళిపాళ ప్రసాద్, శంకర్ రెడ్డి, పిచ్చి రెడ్డి, బ్రహ్మ రెడ్డి, నితిన్ రెడ్డి, మహిళా కార్యకర్తలు మాజీ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటా





**జగన్ పాలనలో భవన కార్మికులు ఆర్థికంగా కుదేలు**

**వైసిపిని వీడిన 50 మంది భవన కార్మికులు**

**దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపి తీర్థం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: భవన నిర్మాణ కార్మికులకు అన్నీ విధాలుగా అండగా ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ అన్నారు. గురువారం నగరంలోని వేమూరి ఫంక్షన్ హాల్‌లో భవన నిర్మాణ కార్మికులుతో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. దామచర్ల అతిథిగా హాజరై మాట్లాడారు. వైసీపీ పార్టీలోని భవన నిర్మాణ కార్మికల సభ్యులు వైసీపీ వీడి సుమారుగా 50 మంది దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టిడిపి లోకి వచ్చారు. ఈసందర్భంగా దామచర్ల మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మీకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటానని, ఎలాంటి సమస్య అయినా నేరుగా నా వద్దకు వస్తే పరిష్కరిస్తానని తెలిపారు. ఐదేళ్ళ జగన్ పాలనలో భవన నిర్మాణ కార్మికులు ఆర్థికంగా కుదేలైయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు గుంజి సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి యానాది, పార్టీ నాయకులు కామేపల్లి శ్రీను, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, తెలుగు మహిళ టి.రమాదేవి, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో దామచర్ల దంపతులు ప్రత్యేక పూజలు







ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో 10వ డివిజన్ పరిధిలోని కొప్పోలు నందు శ్రీ చెన్నకేశవ స్వామిని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ దంపతులు దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ముందుగా దామచర్ల దంప తులు సాదర స్వాగతం పలికారు. అనంతరం సంప్రదా యబద్ధంగా స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దామచర్ల వెంట పార్టీ నాయకులు మంత్రి శ్రీను, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరికి మద్దతుగా టిడిపిలోకి వైసిపి నేతలు

**పెద్దఎత్తున ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో చేరికలు**

**అందరూ కలిసి రండి అభివృద్ధిని పునః ప్రారంభిద్దాం**

**నేతలతో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి**





పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేని విధంగా పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ నేతలు కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కు మద్దతు తెలిపి తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే వేలాదిమంది వైసిపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలోకి వలసల పరంపర గత రెండు నెలలుగా కొనసాగుతుంది. పార్టీలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరి చేస్తున్న అభివృద్ధి.. సేవా కార్యక్రమాలు... మంచి మనస్సు... ఆయన ఆప్యాయత అనురాగాలకు మంత్రముగ్ధులవుతున్నారు. గురువారం మార్టూరు ,పెద్దగంజాం, ఉప్పుటూరు, గర్నెపూడి, కోనంకి గ్రామాల నుంచి వందలాదిమంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర పునర్నిర్మాణం... భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు. వైసీపీ పాలనలో అరాచకం విధ్వంసం దౌర్జన్యం దోపిడి తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రజలంతా భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రజా కూటమి అధికారంలోకి రావడం తథ్యం అన్నారు.

**పెద్దగంజాం:**

పెద్దగంజాం చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు పలువురు ఎమ్మెల్యే ఏలూరు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వారిలో భీమవరపు సుందరకొండ, ఆముదాలపల్లి శివ, భీమవరపు రాములు, ఆముదాలపల్లి గోపి, భీమవరపు శ్రీను, మాటూరి రామచంద్ర, ఆముదాలపల్లి అంకమ్మరావు, భీమవరపు శ్రీనివాసరావు, ఆముదాలపల్లి మురళి, భీమవరపు కోటయ్య, భీమవరపు వెంకటేష్, నూటక్కి కోటేశ్వరరావులు ఉన్నారు.

**ఉప్పుటూరు:**ఇప్పుడు చెందిన పలువురు వైసీపీ నేతలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారిలోపాలేరు శివ నాగేశ్వరరావు, షేక్ కరిముల్లా, ఉరుమ కుమార వీరభద్రరావు, కొమ్మన బోయిన కోటయ్య, షేక్ ఖాసింబుడే లు ఉన్నారు.

**మార్టూరు:**

మార్టూరు నగరానికి చెందిన పాలపర్తి వెంకటేశ్వర్లు, ఉయ్యాల ఆంజనేయులు, పాలపర్తి రత్తయ్య, పాలపర్తి నాగరాజు, పాలపర్తి కోటేశ్వరరావు, అలపర్తి వీరబ్రహ్మం,ఉయ్యాల నరేంద్ర, పేరం అనిల్ లు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

మార్టూరు తూర్పు బజార్‌కు చెందిన దగ్గుబాటి సుధాకర్,దగ్గుబాటి సురేష్,మక్కెన రమణ,కోటి శ్రీనివాసరావు,దాసి రక్షణ టిడిపిలో చేరారు. అలాగే కోనంకి పఠాన్ నాగూర్ వలి తెలుగుదేశం పార్టీలో చేరారు.

**గర్నెపూడి:** గర్నెపూడి గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ వలీ, షేక్ కాసింబుడే, పటాన్ నాగూర్ మీరషా, షేక్ నాగూర్ వలి, పటాన్ సుభాని, కోరిటాల ఈశ్వరచంద్ర బజార్ లకు ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.